

పేరుకు అవి ఎనిమిది నియోజకవర్గాలు. కానీ, పందెపురాయుళ్లకు ఇప్పుడు అవే కాసులు కురిపిస్తున్నాయి. కీలకమైన ఈ నియోజకవర్గాలపై భారీగా బెట్టింగులు సాగుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా చర్చలోకి వచ్చాయి. అవినీతికి, అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఈ పోరును బెట్టింగ్‌రాజులు తమకు అనుకూలంగా మార్చుకుని, విశ్లేషణ చేపట్టి మరీ రూ.కోట్లలో పందేలు కాస్తున్నారు. గుడివాడ, గన్నవరం, పెనమలూరు, విజయవాడ తూర్పు, సెంట్రల్, పశ్చిమ, మచిలీపట్నం అభ్యర్థుల గెలుపోటములపై ఇప్పుడు అందరి దృష్టి కేంద్రీకృతంగా కాగా, పందెపురాయుళ్లకు మాత్రం పైసావసూల్ నియోజకవర్గాలుగా మారాయి.

- (విజయవాడ, ఆంధ్రజ్యోతి)

కాసుకో..!

పందెపురాయుళ్లకు హాట్‌సీట్లుగా ఆ ఎనిమిది నియోజకవర్గాలు



ఆ నాలుగింట.. రూ.లక్షల్లో పందేలు

పెనమలూరు నియోజకవర్గం నుంచి మంత్రి జోగి రమేశ్ పోటీ చేస్తున్నారు. చంద్రబాబు ఇంటిపై దాడి, ప్రతిపక్ష నేతను బూతులు తిట్టడం వంటి ఘటనలతో ఈయనకు మంత్రి పదవి దక్కింది. అవినీతిలోనూ రాష్ట్రవ్యాప్త గుర్తింపు ఉంది. ప్రస్తుతం ఈయన సిటింగ్ స్థానం పెడన నియోజకవర్గం. అక్కడ చేసిన అవినీతికి గెలుపు కష్టమని వైసీపీ అధిష్ఠానం పెనమలూరుకు మార్చింది. టీడీపీ అభ్యర్థిగా బోడె ప్రసాద్ బరిలో ఉన్నారు. ఇక వైసీపీ ప్రభుత్వంలో తొలి విడత మంత్రులుగా పనిచేసిన కొడాలి నాని, వెలంపల్లి శ్రీనివాసరావు, పేర్ని నాని పోటీచేసే స్థానాలపైనా ఉత్కంఠ నెలకొంది. వీరిలో పేర్ని నాని.. ఆయన తనయుడు కిట్టును రంగంలోకి దింపారు. కాగా, వెలంపల్లి శ్రీనివాసరావు.. జోగి బాటలోనే నడుస్తున్నారు. సిటింగ్ స్థానమైన విజయవాడ పశ్చిమ నుంచి కాకుండా సెంట్రల్ నుంచి బరిలోకి దిగుతున్నారు. కొడాలి నాని గుడివాడ నుంచి పోటీలో ఉన్నారు. పేర్ని కిట్టుపై టీడీపీ నుంచి కొల్లు రవీంద్ర, వెలంపల్లిపై బొండా ఉమ, కొడాలి నానీపై వెనిగండ్ల రాము పోటీ చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చేయనంత ఖర్చును వైసీపీ అభ్యర్థులు పెనమలూరు, విజయవాడ సెంట్రల్, మచిలీపట్నం, గుడివాడల్లో ఖర్చు చేస్తున్నారు. దీంతో ఈ నియోజకవర్గాలు పందెపురాయుళ్లకూ హాట్ సీట్‌గా మారాయి. ఈ నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారన్న దానిపై రూ.లక్షల్లో పందేలు జరుగుతున్నాయి.

- ఎన్టీఆర్‌లో విజయవాడ తూర్పు, సెంట్రల్, పశ్చిమ, మైలవరం
- కృష్ణాలో గుడివాడ, గన్నవరం, మచిలీపట్నం, పెనమలూరు
- గెలుపోటములు, మెజారిటీలపై రూ.కోట్లలో పందేలు
- ఎవరి విజయం ఎంత అనే అంశంపై విశ్లేషణలు

గన్నవరం, విజయవాడ తూర్పుపై రూ.కోట్లలో..

గన్నవరం నుంచి టీడీపీ అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు పోటీలో ఉన్నారు. ఈయనపై వైసీపీ అభ్యర్థిగా వంశీ పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో వెంకట్రావు వైసీపీ అభ్యర్థిగా, వంశీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పట్లోనూ ఈ సీటుపై జోరుగా పందేలు సాగాయి. ప్రస్తుతం వంశీ వైసీపీ పంచన చేరారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని అసెంబ్లీ సాక్షిగా అవమానించేలా మాట్లాడారు. ఈ పరిణామాలు వంశీని రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిలో పడేలా చేశాయి. ఇక విజయవాడ తూర్పు నుంచి వైసీపీ అభ్యర్థిగా దేవినేని నెహ్రూ తనయుడు అవినాష్ బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో అవినాష్ గుడివాడ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ సమయంలోనూ గుడివాడ సీటుపై జోరుగా పందేలు నడిచాయి. ఈసారి పార్టీ మారి వైసీపీలో చేరిన అవినాష్ విజయవాడ తూర్పు నుంచి పోటీ చేస్తున్నారు. ఆయనపై టీడీపీ అభ్యర్థిగా గద్దె రామ్మోహన్ పోటీకి దిగుతున్నారు. ఈ రెండు నియోజకవర్గాలపై రూ.కోట్లలో పందేలు కాస్తున్నారు.

మైలవరంపై చర్చ

మైలవరం నుంచి సిటింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈయన ప్రత్యర్థిగా వైసీపీ నుంచి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని జడ్పీటీసీ సభ్యుడు సర్నాల తిరుపతిరావు పోటీ చేస్తున్నారు. అయితే, ఈ సీటును వైసీపీ పెద్దలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. దీంతో ఇక్కడ గెలుపు ఎవరిదనే దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. విజయవాడ పశ్చిమలోనూ సేమ్ ఇదే సీన్. ఇక్కడ ప్రముఖ పారిశ్రామికవేత్త సుజనా చౌదరి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తుంటే, ఆయనకు ప్రత్యర్థిగా వైసీపీ నుంచి షేక్ ఆసిఫ్ ఉన్నారు. ఈ స్థానాలపైనా ఆసక్తికర చర్చ నడుస్తోంది.

విశ్లేషించి.. బెట్టింగ్‌లు పెట్టి..

గుడివాడ నుంచి వరుసగా నాలుగు సార్లు గెలుపొందిన కొడాలి నానీకి ఈసారి ఓటమి ఖాయమని విశ్లేషకుల అంచనా. అదే జరిగితే రాజకీయాల్లోనూ, వయసులోనూ తనకన్నా చిన్నవాడైన వెనిగండ్ల రాము చేతిలో నాని ఓడినట్లవుతుంది. గన్నవరంలోనూ సేమ్ సీన్. ఇక్కడ హ్యాట్రిక్ కొట్టాలని తహతహలాడుతున్న వంశీ, చిరకాల ప్రత్యర్థిపై విజయం సాధించాలన్న కసితో వెంకట్రావు హోరాహోరీగా పోరాడుతున్నారు. విజయవాడ తూర్పులో గద్దె రామ్మోహన్ గెలిస్తే హ్యాట్రిక్ కొడతారు. అవినాష్ విజయం కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ అంశాలన్నీ పందెపు రాయుళ్లను విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. దీంతో ఆయా స్థానాలపై కోట్లాది రూపాయల పందేలు నడుస్తున్నాయి. మెజారిటీపైనా జోరుగా పందేలు సాగుతున్నాయి.

కెనాల్‌రోడ్డులో కేశినేని చిన్ని ర్యాలీ (ఇన్‌సెట్‌లో) బుల్లెట్‌పై చిన్ని, బుద్దా వెంకన్న





నామినేషన్ల జాతర

రెండో రోజూ భారీగా నామినేషన్లు

- ఎన్టీఆర్ జిల్లాలో 18, కృష్ణాజిల్లాలో 8
- అట్టహాసంగా విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని నామినేషన్
- ర్యాలీలు, ప్రచారాలతో పండుగ వాతావరణం
- సీపీఎం, సీపీఐ నాయకులు సహా ఇతర పార్టీల వారు కూడా..

నామినేషన్ల జాతర రెండోరోజు శుక్రవారం కూడా కొనసాగింది. రెండు జిల్లాల్లో భారీగానే నామినేషన్లు పడ్డాయి. ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ, ఇతర రాజకీయ పక్షాలతో పాటు స్వతంత్రులు, సోషలిస్టు పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఎన్టీఆర్ జిల్లాలో 18, కృష్ణాజిల్లాలో 8 దాఖలయ్యాయి. అభ్యర్థుల ర్యాలీలు, ప్రచారాలతో ఎన్నికల పండుగ వాతావరణం కనిపిస్తోంది.

- విజయవాడ/మచిలీపట్నం, ఆంధ్రజ్యోతి

ఎన్టీఆర్ జిల్లాలో..

ఎన్టీఆర్ జిల్లావ్యాప్తంగా శుక్రవారం 18 నామినేషన్లు దాఖలయ్యాయి. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి 3 నామినేషన్లు పడగా, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు 15 దాఖలయ్యాయి. టీడీపీ తరఫున అత్యధికంగా 6 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో ఒక ఎంపీ కాగా, 5 ఎమ్మెల్యే నామినేషన్లు. వైసీపీకి ఒకే ఒక్క అసెంబ్లీ నామినేషన్ దాఖలైంది. సీపీఎం తరఫున ఒకటి, సీపీఐ తరఫున ఒకటి దాఖలయ్యాయి.

విజయవాడ పార్లమెంట్‌కు 3

విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) నామినేషన్ దాఖలు చేశారు. కేశినేని చిన్ని ఒక సెట్ నామినేషన్ వేశారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ)-అథవాలేకు చెందిన పేరం శివనాగేశ్వరరావు రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. తెలుగు రాజ్యాధికార సమితి పార్టీకి చెందిన బి.శ్రీనివాసరావు

- మిగతా 8లో

కృష్ణాజిల్లాలో..

కృష్ణాజిల్లాలో శుక్రవారం 8 నామినేషన్లు దాఖలయ్యాయి. పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్ నామినేషన్ వేశారు. అదే నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా బోడె హేమచౌదరి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, టీడీపీ నాయకుడు వంగవీటి రాధా, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ తదితరులు హాజరయ్యారు. అవనిగడ్డ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా నాదెళ్ల గిరిధర్ నామినేషన్ వేశారు. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్డాది గోవిందరావు, బహుజన సమాజ్‌పార్టీ అభ్యర్థిగా గుడివాడ బోసుబాబు నామినేషన్ వేశారు. మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం పిరమిడ్ పార్టీ అభ్యర్థిగా బడుగు క్రాంతికుమార్ నామినేషన్ వేశారు. గన్నవరం, పెడన, మచిలీపట్నం, పామర్రు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి నామినేషన్లేమీ పడలేదు.



బోడె ప్రసాద్ ర్యాలీలో పాల్గొన్న వైవీబీ, పంచుమర్తి అనురాధ, బాలశౌరి, రాధా, కొనకళ్ల

వైసీపీ నెత్తిన బండరాయి



గులకరాయి సానుభూతి అస్త్రం వైసీపీ నెత్తిన బండరాయిగా మారింది. కేవలం వడ్డెర కులాన్ని టార్గెట్‌గా చేసుకుని ఎన్నికల్లో సానుభూతి పొందాలన్న పన్నాగం చివరికి వైసీపీ మెడకే చుట్టుకుంది. ఒక కులానికి చెందిన మైనర్లయిన బాలురును అదుపులోకి తీసుకోవడం, పోలీసులు ఏ2గా చెబుతున్న వేముల దుర్గారావును ఇంతవరకు కుటుంబ సభ్యులకు చూపించకపోవడంతో వడ్డెర కులస్తులు పిడికిలి బిగించారు. ఎన్నికల ముందు మైలేజ్ కోసం తమ కులాన్ని దోషిగా చిత్రీకరించారని ఆగ్రహిస్తూ భవిష్యత్తు కార్యాచరణకు సిద్ధమవుతున్నారు.

గులకరాయి ఘటనలో వైసీపీపై వడ్డెర కులస్తుల ఆగ్రహం

- రాష్ట్రవ్యాప్తంగా ఏకతాటిపైకి వస్తున్న సంఘ నేతలు
- రెండు రోజుల్లో కార్యాచరణ ప్రకటించే అవకాశం
- డీజీపీని, ఈసీని కలవడానికి సన్నాహాలు
- తగిన మూల్యం ఉంటుందని హెచ్చరిక

అజిత్‌సింగ్‌నగర్, ఏప్రిల్ 19 : సీఎం జగన్‌పై గులకరాయి దాడి ఘటనలో తమ కులస్తులను ఇరికించడంపై వడ్డెర కులస్తులు పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఒకటి రెండు రోజుల్లో కార్యాచరణ ప్రకటించనున్నారు. ముందుగా పార్టీలకు అతీతంగా వడ్డెర సంఘాల నేతలు ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు నగరంలోని నేతలతో పాటు రెండు జిల్లాల నేతలు రంగంలోకి దిగుతున్నారు. ఈ సమావేశం అనంతరం కార్యచరణ రూపొందించే అవకాశాలు ఉన్నాయి.

వేముల సతీష్‌తో ములాఖత్‌కు ఏర్పాట్లు

ఈ కేసులో ఏ1 నిందితుడిగా పేర్కొన్న వేముల సతీష్ ప్రస్తుతం 14 రోజుల రిమాండ్‌తో నగరంలోని సబ్‌జైల్లో ఉన్నాడు. కోడికత్తి కేసు న్యాయవాది అబ్దుల్ సలీం, సతీష్ తల్లిదండ్రులు శనివారం సతీష్‌తో ములాఖత్ అయ్యేందుకు సమాయత్తమయ్యారు. అయితే, సతీష్‌ను నగరంలోని సబ్‌జైలు నుంచి శుక్రవారం రాత్రే నెల్లూరులోని సబ్‌జైలుకు తరలించినట్లు తెలిసింది. దీంతో నెల్లూరు సబ్ జైలులో కలిసేందుకు సిద్ధమవుతున్నారు. జరిగిన ఘటనపై సతీష్‌తో మాట్లాడి, అసలు విషయాన్ని అడిగి తెలుసుకుని తదుపరి చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

దుర్గారావును చూపించరెందుకు..?

మూడు రోజుల క్రితం పోలీసులు అదుపులోకి తీసుకున్న వేముల దుర్గారావును కుటుంబ సభ్యులకు చూపించకపోవడంపై వడ్డెర సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకుని మూడు రోజులు అవుతున్నా ఇంతవరకు కోర్టుకు హాజరు పరచకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సెర్చ్ వారెంట్‌లో కూడా అతని ఆచూకీ తెలియకపోవడంపై ఇటు కుటుంబ సభ్యుల్లో, అటు వడ్డెర సంఘం నేతల్లో ఆందోళన పెరిగింది.

డీజీపీ, ఈసీని కలవనున్న నేతలు

ముఖ్యమంత్రి జగన్‌పై గులకరాయి దాడి జరగటం, రెండు రోజుల వ్యవధిలోనే ఒకే కులానికి చెందిన 11 మందిని అదుపులోకి తీసుకోవడం, ఆపై ఇద్దరిని నిందితులుగా నిర్ధారించడం, ఒకరికి రిమాండ్ విధించడం, మరో వ్యక్తి ఆచూకీ చెప్పకపోవడంపై వడ్డెర సంఘం నేతలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై రాష్ట్ర డీజీపీ, ఈసీని కలిసేందుకు వడ్డెర సంఘం నేతలు సిద్ధమయ్యారు. రెండు బృందాలుగా వెళ్లి డీజీపీని, ఈసీని కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తామని సంఘం నేతలు తెలిపారు.

నిందలు మోపారు..



జగన్‌పై జరిగిన దాడి ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపకుండానే ఏకపక్షంగా వడ్డెర కులస్తులపై నిందలు వేశారు. వైసీపీకి సానుభూతి కోసం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వడ్డెరలను వాడుకోవడం అన్యాయం. వైసీపీ నాయకులు, పోలీసులు వడ్డెర కులస్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించారు. రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం.

- కుంచం వాసుకుమార్, వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా యువజన కార్యనిర్వాహక కార్యదర్శి

కక్ష కట్టినట్టుగా..



గత ఎన్నికల్లో వేముల దుర్గారావు వైసీపీకి పనిచేశాడు. పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వకపోడంతో టీడీపీ నాయకులతో సఖ్యతగా ఉంటున్నాడు. టీడీపీ బీసీలకు తగిన గుర్తింపు ఇస్తుందని భావించాడు. అతన్ని వెనుక వడ్డెరల బలం పెరుగుతూ వచ్చింది. ఇంతలో జగన్‌పై గులకరాయి దాడి జరగటం, దుర్గారావును అదుపులోకి తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కేవలం వడ్డెరల బలం కూడగట్టుకుంటున్నాడనే కారణంతోనే కక్షకట్టి నింద మోపారు.

- వేముల బాజీ, రాష్ట్ర వడ్డెర సంఘం నగర యువజన ఉపాధ్యక్షుడు

బలహీన వర్గమనే..



రాష్ట్రంలో కూలీనాలి చేసుకుని ఏ పూటకాపూట పొట్ట పోసుకునే కుటుంబాలు వడ్డెరలవి. ఆర్థికంగా, రాజకీయంగా ఎలాంటి బలం లేని బలహీన వర్గం కావడం వల్లే మా కులస్తులపై నిందలు వేశారు. నిందలు వేసి సానుభూతి సంపాదించి ఆపై గెలవాలన్న వైసీపీ ఎత్తుగడ స్పష్టంగా తెలుస్తుంది. దీన్ని మేము కచ్చితంగా తిప్పి కొడతాం.

- బండారు రాజు, రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా యువజన ప్రధాన కార్యదర్శి

బ్రహ్మాండనాయకికి బ్రహ్మోత్సవం

ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో చైత్రమాస వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 27వ తేదీ వరకూ జరిగే ఉత్సవాలకు ఈవో కేఎస్ రామారావు అంకురార్పణ చేశారు. గంగా సమేత దుర్గామల్లేశ్వరుల ఉత్సవ విగ్రహాలను వధూవరులుగా అలంకరించి, వెండి పల్లకీలో ఊరేగించారు.





ఆక్వాకు ఏదీ ఆసరా..!

నిబంధనల పేరుతో కొందరికే విద్యుత్ సబ్సిడీ

బిల్లులు చెల్లించలేక సాగు వదిలేస్తున్న రైతులు

జిల్లాలో ఆక్వా పరిశ్రమ అధ్వాన స్థితికి చేరింది. టీడీపీ ప్రభుత్వం యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.2కే పరిమితం చేయగా, కృష్ణా జిల్లావ్యాప్తంగా దాదాపు 98 వేల ఎకరాల్లో 70 వేల ఎకరాలకు పైగా సాగు జరిగేది. ఆ తర్వాత యూనిట్ రూ.1.50కు కూడా తగ్గించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆక్వా జోన్ వ్యవస్థను తీసుకొచ్చి కొందరికే సబ్సిడీ పరిమితం చేయటంతో ఈ పరిశ్రమ క్రమంగా కుదేలైన తీరుపై ప్రత్యేక కథనం

జన కేతనంలో..



సీతానగరంలో పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న ఈవో

దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వన్‌టౌన్, ఏప్రిల్ 19 : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం చైత్రమాస వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. తొలిరోజు శుక్రవారం మంగళవాయిద్యాలు, పండితుల వేదఘోష, వేద మంత్రాల మధ్య వైదిక కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు, అర్చక సిబ్బందితో పాటు ఈవో కేఎస్ రామారావు పాల్గొని గంగా, పార్వతి సమేత మల్లేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. పుణ్యాహవచనం, గణపతిపూజ, అఖండ దీపస్థాపన, కలశారాధన, ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్ఠాపన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గంగా, పార్వతి సమేత మల్లేశ్వరస్వామికి మంగళస్నానాలు చేయించారు. స్వామి, అమ్మవార్లను వధూవరులుగా అలంకరించారు. సాయంత్రం ధ్వజారోహణ చేసి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెండి పల్లకిపై ఉత్సవమూర్తులను ఊరేగించారు. మహామండపం నుంచి కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, కోమలావిలాస్ సెంటర్, సామరంగం చౌక్, బ్రాహ్మణ వీధి, రథం సెంటర్ల మీదుగా తిరిగి కొండపైకి ఊరేగింపు చేరుకుంది. ఈవో రామారావు, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మకు కానుకగా 4 బంగారు గాజులు

గుడివాడ రాజేంద్రనగర్‌కు చెందిన కె.సింధూర కుటుంబ సభ్యులు శుక్రవారం ఆలయానికి విచ్చేసి 55 గ్రాముల బరువు గల 4 బంగారు గాజులను అమ్మవారికి అలంకరణ నిమిత్తం కానుకగా ఈవో రామారావుకు అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న ఎన్నికల అధికారి సౌరభశర్మ



కనకదుర్గమ్మను ఎన్నికల అభ్యర్థుల వ్యయపరిశీలకుడు సౌరబ్ శర్మ దర్శించుకున్నారు. ఈవో కేఎస్ రామారావు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈవో ఆయనకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు.

దుర్గగుడిలో మౌలిక వసతుల పరిశీలన

దుర్గగుడిలో క్యూలలో భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, శానిటేషన్ తదితర వసతులపై ఈఈ రమాదేవితో కలిసి ఈవో రామారావు తనిఖీలు చేశారు. భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడొద్దని భక్తులకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని వసతులు మెరుగుపరచాలని సూచించారు. ప్రసాదాల కౌంటర్‌లో ఆకస్మిక తనిఖీ చేసి స్టాక్ వెరిఫికేషన్ రిజిస్టర్ నిర్వహణ తదితరాలను సరిచూశారు.

ధర్మపథం వేదికపై ఆంధ్ర నాట్యప్రదర్శన

ధర్మపథం వేదికపై శుక్రవారం రాయన శ్రీనివాసరావు బృందంతో ఆంధ్ర నాట్య ప్రదర్శన జరిగింది. నవ్య, శ్రావణి, తిలోత్తమ, లీలాలాస్య, హేమ, అపర్ణ, లక్ష్మిచైత్ర, మీనాక్షి, పి.ఉష, జశ్రిత, మధులిక ఆంధ్రనాట్యంలో పాల్గొన్నారు. ఆద్యంతం ఆంధ్రనాట్యం ఆకట్టుకుంది. దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం దత్తత దేవాలయం సీతానగరంలోని శ్రీమద్వీరాంజనేయ సహిత కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన పూర్ణాహుతితో శ్రీరామనవమి ఉత్సవాలు ముగిశాయి.



యూపీఎస్సీ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమావేశమైన కలెక్టర్ ఢిల్లీరావు

యూపీఎస్సీ పరీక్షలు పక్కాగా నిర్వహించాలి

▸▸ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

కృష్ణలంక, ఏప్రిల్ 19 : ఈనెల 21వ తేదీ ఆదివారం నిర్వహించనున్న యూపీఎస్సీ పరీక్షలను ఎటువంటి లోటు పాట్లు లేకుండా పక్కాగా నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ద్వారా నిర్వహించే పరీక్షల నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్‌లో వెన్యూ సూపర్‌వైజర్లు, లైజన్ కం ఇన్‌స్పెక్టింగ్ అధికారులతో కలెక్టర్ ఢిల్లీరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 21వ తేదీ ఆదివారం నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ), నేవల్ అకాడమీ (ఎన్ఏ), సీడీఎస్ (కంబైండ్ డిఫెన్స్ సర్వీస్) పరీక్షలను యూపీఎస్సీ నిర్వహించనుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1,872 మంది పరీక్షకు హాజరుకానున్నారని, ఐదు పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్టు చెప్పారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ), నావెల్ అకాడమీ (ఎన్ఏ) పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వుంటుందన్నారు. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు, మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం ఐదుగురు రూటు అధికారులతో పాటు ఐదుగురు లైజన్ అధికారులను నియమించినట్లు చెప్పారు. ఇప్పటికే పరీక్షా పత్రాలను స్ట్రాంగ్ రూంలో భద్రపరచడం జరిగిందన్నారు. సకాలంలో పరీక్షా పత్రాలు కేంద్రాలకు చేరుకొనేలా రూటు అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాగే పోలీస్, తపాలా, వైద్య ఆరోగ్యం, ఏపీఈపీడీసీఎల్, జీవీఎంసీ తదితర శాఖలు తమ విధులను పాటించాలని చెప్పారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, లైజన్ అధికారులు, పోలీసు, తపాలా, వైద్యఆరోగ్యం, ఏపీఈపీడీసీఎల్, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ విద్యాసాగర్

పారదర్శకతతో ఎన్నికల విధులు నిర్వహిద్దాం

▸▸ జిల్లా జేఏసీ చైర్మన్ విద్యాసాగర్

కృష్ణలంక, ఏప్రిల్ 19 : మే 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని, నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు విజయవంతంగా నిర్వహించడం ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి జిల్లా యంత్రాంగానికి మంచి పేరు తీసుకువద్దామని ఏపీ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ విద్యాసాగర్ పిలుపునిచ్చారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎన్నికల విధులు నిర్వర్తించే వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులకు శుక్రవారం గాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీవో హోంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఫారం 12 పత్రాన్ని ఇవ్వడం జరిగిందని, ఈ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి నిర్దేశిత సమయంలోగా ఉద్యోగులు పూర్తిచేసి రిటర్నింగ్ అధికారికి అందచేయాలని కోరారు. ఏదైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనచో తక్షణమే సంఘం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అధికారులు పోస్టల్ బ్యాలెట్ అంశంలో, ఫెసిలిటేషన్ సెంటర్ల విషయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఖచ్చితమైన సమాచారం వుండే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నిర్దేశిత గడువుని కొన్నిరోజులు పొడిగించాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్‌పై ఉద్యోగ, ఉపాధ్యాయులకున్న సందిగ్ధాన్ని తొలగిస్తూ గైడ్‌లైన్స్ జారీ చేయాలని కోరారు. ఈసారి ఉద్యోగులకు చేతికి పోస్టల్ ఇవ్వరని, వాటిని మే 5, 6 తేదీల్లో సంబంధిత రిటర్నింగ్ అధికారి నిర్దేశించిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో అప్పటికప్పుడు జారీ చేయబడిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన పరిస్థితి వుందని, దీనిని అందరూ గుర్తించాలని చెప్పారు. సమావేశంలో వివిధ శాఖల ఉద్యోగుల ప్రతినిధులు, పి.రమేష్, బి.సతీష్‌కుమార్, బీవీ రమణ, ఎం.మధుసూధనరావు, ఎస్.కె.నజీరుద్దీన్, సీవీఆర్ ప్రసాద్, పి.శ్రీనివాసరావు, కె.శివశంకర్, డి.విశ్వనాథ్, మహిళా ఉద్యోగుల ప్రతినిధి కె.శివలీల తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవంలా..

▸▸ అట్టహాసంగా కేశినేని శివనాథ్(చిన్ని) నామినేషన్ ▸▸ భారీగా హాజరైన పార్టీ శ్రేణులు

వన్‌టౌన్, ఏప్రిల్ 19 : బీజేపీ-జనసేన బలపరచిన విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) శుక్రవారం విజయోత్సవంలా.. ఉత్సాహపూరిత వాతావరణంలో అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. తొలుత దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ర్యాలీగా వెళుతుండగా.. కేశినేని చిన్ని, జానకీలక్ష్మి దంపతులకు గుమ్మడికాయలతో దిష్టి తీసి హారతులు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక వాహనంపై ర్యాలీగా బయలుదేరగా.. కేశినేని శివనాథ్ కుటుంబసభ్యులు, బుద్దా వెంకన్న, గద్దె రామ్మోహన్, ఆళ్ల గోపాలకృష్ణ, తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బీజేపీ-జనసేన-టీడీపీ శ్రేణులు పార్టీ జెండాలతో ఆకర్షణీయంగా జన ప్రవాహంతో ర్యాలీ కొనసాగింది. పెద్ద ఎత్తున జనం పాల్గొనడంతో విజయం ముందే వచ్చేసిందన్న ఆనందోత్సాహాల్లో పార్టీశ్రేణులు ఉన్నారు. తొలుత బుద్దా వెంకన్న బైక్‌పై కేశినేని చిన్ని సందడి చేశారు. బందర్‌రోడ్డులోని మాంటిస్సోరి స్కూల్‌లో సబ్‌కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీ చేరుకుంది. మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ సంతకం చేసి ప్రతిపాదన చేయగా నామినేషన్ పత్రాన్ని శివనాథ్ రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

ముందుగా గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో శివనాథ్ కుటుంబసభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెంజిసర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి ఆధ్వర్యంలో మహిళలు చిన్నికి హారతులు ఇచ్చి విజయ తిలకం దిద్దారు. హజరత్ సయ్యద్ షాహీ ఖాదిరి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కెనాల్‌రోడ్డులో వినాయకుడి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న బుల్లెట్ నడపగా కేశినేని శివనాథ్ కండువా గాలిలో ఊపుతూ ప్రజలకు అభివాదం చేశారు. పార్టీశ్రేణులు చిన్నికి గజమాలలతో స్వాగతం పలికారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, తూర్పు నియోజకవర్గ అభ్యర్థి గద్దె రామ్మోహన్, పట్టాభిరామ్, నాగుల్‌మీరా, ఎంఎస్ బేగ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన సమన్వయకర్త అమ్మిశెట్టి వాసులు పాల్గొన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురునాధం, యునైటెడ్ క్రిష్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు అప్పికట్ల జవహర్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. నామినేషన్ దాఖలుకు ముహూర్తం దగ్గరపడటంతో విజయవాడ పాత బస్టాండ్ నుంచి జలీల్‌ఖాన్‌తో కారులో సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నందిగామ అభ్యర్థిని తంగిరాల సౌమ్య శివనాథ్‌కు అభినందనలు తెలిపారు.



బుద్దా వెంకన్న బుల్లెట్‌పై పార్టీశ్రేణుల కేరింతల మధ్య నామినేషన్ వేసేందుకు వెళుతున్న కేశినేని చిన్ని

ఏడు నియోజకవర్గాలు గెలిపిస్తా.. బాబుకు కానుకగా ఇస్తా

నామినేషన్ అనంతరం శివనాథ్ మాట్లాడుతూ, చంద్రబాబునాయుడు తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనని, మాట నిలబెట్టేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని పార్లమెంట్ ఏడు నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించి కానుకగా ఇస్తానని తెలిపారు. తనకు అండగా నిలబడిన కార్యకర్తలకు ఎప్పుడూ తోడుగా ఉంటానని చెప్పారు. రాష్ట్రంలో, దేశంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. కుంటుపడిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి చంద్రబాబు నాయకత్వం కావాలని, మోదీ సహకారం ఉండాలని చెప్పారు. త్వరలో విజయవాడ పార్లమెంట్ నియోజవర్గానికి సంబంధించి స్థానిక మ్యానిఫెస్టో విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో టీఎస్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, వివిధ విభాగాల నాయకులు షేక్ ఆశా, సొంగా సంజయ్ వర్మ, ఇత్తడి చార్లెస్, కరీముల్లా, చెన్నుపాటి శ్రీను, కాకు మల్లికార్జునయాదవ్, వెనిగండ్ల రాము, తిరువూరు టీడీపీ నాయకులు శావల దేవదత్, బీసీ నాయకురాలు నూకాలమ్మ, జనసేన సెంట్రల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంశీ, ఏడు నియోజకవర్గాలలోని బీజేపీ, జనసేన, టీడీపీ ఇన్‌చార్జులు, మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్‌లు, మహిళా నాయకురాళ్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెనమలూరులో బోడె ప్రసాద్..

పెనమలూరు : వచ్చే ఎన్నికల్లో పెనమలూరు అసెంబ్లీ సీటును అత్యధిక మెజారిటీతో గెలిచి అధినేత చంద్రబాబుకు కానుకగా ఇస్తానని టీడీపీ కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం రెండు సెట్ల నామినేషన్ల పత్రాలను ఆయన నియోజకవర్గ కార్యాలయంలో ఆర్వో రాజుకు అందజేశారు. బోడె సతీమణి హేమ మరో రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం బోడె ప్రసాద్ మాట్లాడుతూ, చంద్రబాబు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వనని స్పష్టం చేశారు. పార్టీల శ్రేణులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా మాట్లాడుతూ, ఒక వ్యక్తి తాను బటన్ నొక్కానని పదేపదే అంటున్నాడని ప్రజలు కూడా టీడీపీ కూటమి గెలుపు కోసం బటన్ నొక్కడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు బోడెను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నామినేషన్ కార్యక్రమంలో బందరు పార్లమెంటు అభ్యర్థి బాలశౌరి, కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్, అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకరబాబు, ముప్పా రాజా, మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్ ప్రసాద్, యార్లగడ్డ సుచిత్ర, షేక్ బుజ్జిలు ఉన్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న బోడె ప్రసాద్

పాడి రైతులకు సబ్సిడీపై 50 యూనిట్లు

▸▸ వల్లభనేని బాలశౌరి హామీ

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 19 : మచిలీపట్నం నియోజకవర్గంలో పాడి పరిశ్రమను నమ్ముకున్న యాదవ కుటుంబాలకు సబ్సిడీపై 50 యూనిట్లను అందజేస్తామని ఎంపీ, మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అన్నారు. శుక్రవారం బందరు కోటలో మాజీ కౌన్సిలర్ బచ్చుల అనిల్‌కుమార్ కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో యువకులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ, పార్లమెంటు పరిధిలో ఉమ్మడి అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు. వైసీపీలో మోసపోయి, విరక్తిచెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీ, జనసేన పార్టీలో చేరుతున్నారన్నారు. వైసీపీ అప్రజాస్వామిక ధోరణులకు రాష్ట్రమంతటా ప్రజలు నిరసిస్తున్నారన్నారు.

చంద్రబాబు, పవన్‌లను విమర్శించే హక్కు పేర్ని నానికి లేదు : కొల్లు రవీంద్ర

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే పేర్ని నాని నుంచి మచిలీపట్నం నగరాన్ని కాపాడుకుందామని మాజీ మంత్రి, ఉమ్మడి మచిలీపట్నం అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం ప్రజాగళం జనప్రభంజనం చూసి పేర్ని నానికి మతిభ్రమించందన్నారు. దాంతో ఇష్టం వచ్చినట్టు చంద్రబాబును, పవన్‌కళ్యాణ్‌ను విమర్శిస్తున్నారన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి పేర్ని నానికి లేదన్నారు. మచిలీపట్నంలో పేర్ని నాని చరిత్ర హీనుడుగా మిగిలిపోతాడన్నారు. బందరును గంజాయి కేంద్రంగా మార్చారన్నారు. జననేతలపై, పోతేపల్లిలో యశ్వంత్‌పై, ఉల్లిపాలెంలో గంజాయి బ్యాచ్‌తో దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ, నీతులు చెప్పే పేర్నినాని కొత్తపూడిలో ఎలా కోట్ల విలువ చేసే గిడ్డంగులు నిర్మించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ కృష్ణాజిల్లా తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, టీడీపీ నగర అధ్యక్షుడు ఎండీ ఇలియాస్ పాషా, కార్యదర్శి పిప్పళ్ల కాంతారావు, టీడీపీ నాయకులు పీవీ ఫణికుమార్, బచ్చుల అనిల్‌కుమార్, కాసాని భాగ్యారావు, లంకే శేషగిరి, తలారి సోమశేఖర్, కుంచే నాని, జనసేన నాయకులు మాదివాడ రాము, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.



బందరుకోటలో టీడీపీలో చేరిన యువకులతో రవీంద్ర, బాలశౌరి

బీసీలకు నిధులు, విధుల్లేని పదవులు!

▸▸ ఆత్మీయ సమావేశాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

మైలవరంరూరల్, ఏప్రిల్ 19 : టీడీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు టీటీడీ చైర్మన్ పదవిని యాదవులకు ఇచ్చి గౌరవమిస్తే.వైసీపీ ప్రభుత్వం కుర్చీలు, బల్లల్లేని, విధుల్లేని, నిధులు లేని పనికిమాలిన కార్పొరేషన్‌లు పెట్టి పనికొచ్చే పదవి ఒక్కటీ ఇవ్వలేదని మైలవరం ఎన్డీయే కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని వెదురుబీడెం, చంద్రాల, గణపవరం గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం కూటమి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అంటే బీసీలని అన్నారు. దశల వారీగా మద్యనిషేధం చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఒక చేత్తో పేదలకు తాయిలాలు ఇచ్చి రెండో చెత్తో వారి బలహీనతతో డబ్బులు వెనక్కి లాక్కొంటున్నారని విమర్శించారు. ఉద్యోగాలకు జీతాలు, పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవన్నారు. రోజువారి వ్యవహారాలు నడపటానికి డబ్బులేదని, కేంద్రం నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం లాక్కుందన్నారు. చదువుకున్న బిడ్డకు ఉద్యోగం వస్తే ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ఒక్కనెలలోనే కుటుంబానికి అందుతాయన్నారు. అభివృద్ధిని సీఎం జగన్మోహనరెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో తాతా పోతురాజు, వజ్రాల కుమారరెడ్డి, చల్లా సుబ్బారావు, ఇనుగంటి శోభన్‌బాబు, విజయబాబు,సీతారామయ్య, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



వెదురుబీడెంలో మాట్లాడుతున్న వసంత



ఏలూరురోడ్డులోఆర్.కృష్ణయ్య బొమ్మతో ఉన్న బోర్డు



కోదండరామాలయంలో మోదీ బొమ్మతో బ్యానర్

నిబంధనలు బేఖాతరు!

గుడివాడ : ఎన్నికల నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నా అధికారులకు పట్టడంలేదు. కోడ్ అమలులోకి వచ్చి నెల కావస్తున్నా అధికారుల ఉదాసీన వైఖరిపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఏలూరోడ్డులోని వైసీపీ ఎన్నికల కార్యాలయం పక్కనే ఉన్న భవనంపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఫొటోతో బీసీ సంఘం బోర్డును ఏర్పాటు చేశారు. పాత మున్సిపల్‌కార్యాలయం వద్ద కోదండరామాలయానికి ప్రధాని మోదీ బొమ్మతో బ్యానర్‌ను పెట్టినా మున్సిపల్, ఎన్నికల అధికారులకు కనపడకపోవడం గమనార్హం. కోడ్ ఉల్లంఘనలపై అధికారులను పలువురు ప్రశ్నిస్తున్నారు.

కూటమితోనే అభివృద్ధి

▸▸ మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, ఏప్రిల్ 19 : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయంతోనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డలో మోపిదేవి మండల వైసీపీ మాజీ అధ్యక్షుడు దుట్టా శివరాజయ్య, గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు మత్తి లతతోపాటు దాదాపు 50 కుటుంబాలు వైసీపీని వీడి జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి జాడ లేకుండాపోయిందని, సహజ వనరుల దోపిడీ యథేచ్ఛగా సాగిందని ఆరోపించారు. రాష్ట్రంలో వైసీపీ అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రతీఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బాలశౌరిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న అవినీతిపై మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆలయ ప్రక్షాళన చేసి గుడిలో అడుగు పెడతానన్నారు. అవినీతిలో ఇమడలేక వైసీపీకి రాజీనామా చేశానని, అభివృద్ధే ధ్యేయంగా పని చేసే బుద్ధప్రసాద్, వల్లభనేని బాలశౌరిల నేతృత్వంలో పని చేయాలని జనసేనలో చేరుతున్నట్లు దుట్టా మోహన శివరాజయ్య తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పూషడపు రత్నగోపాల్, రాయపూడి వేణుగోపాలరావు, గుడివాక శివరావు, కొక్కిలిగడ్డ మాధవి, టీడీపీ నేతలు రాగూర్, చందన రంగారావు, న్యాయవాది బాసు నాంచారయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



బుద్ధప్రసాద్ సమక్షంలో పార్టీలో చేరుతున్న వైసీపీ నేతలు

ఇవే నాకు చివరి ఎన్నికలు : మండలి

ఘంటసాల : ఘంటసాల మండలం అచ్చెంపాలెంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశంలో మండలి బుద్ధప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్య చేశారు. 'ఇవే నాకు చివరి ఎన్నికలు' అని మండలి సభాసముఖంగా ప్రకటించారు. 2024 ఎన్నికల్లో పోటీ చేయకూడదనుకున్నప్పటికీ అనివార్య కారణాలతో జనసేన పార్టీలోకి చేరి ఎన్నికల బరిలో నిలబడినట్టు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేశానని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఘంటసాల, చల్లపల్లి మండలాలు అవనిగడ్డ నియోజకవర్గంలో కలవటంతో ఈ మండలాలను కూడా అభివృద్ధి చేసే అవకాశం కలిగిందన్నారు.

నామినేషన్ల జాతర

(7వ పేజీ తరువాయి)

రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు.

అసెంబ్లీ నియోజకవర్గాలకు 15

విజయవాడ పశ్చిమ నుంచి వైసీపీకి చెందిన షేక్ ఆసిఫ్ నామినేషన్ వేశారు. సీపీఐ తరఫున జి.కోటేశ్వరరావు, ఎంసీపీఐ (యూ) తరఫున ఖదీర్ భాషా షేక్, స్వతంత్ర అభ్యర్థిగా రత్నావత్ కిషోర్ నామినేషన్ వేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ తరఫున బొండా ఉమామహేశ్వరరావు నామినేషన్ వేశారు. సీపీఎం (మార్క్సిస్టు) తరఫున చిగురుపాటి బాబూరావు, స్వతంత్ర అభ్యర్థిగా బొప్పన గాంధీ, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా కె.శివశంకర్ నామినేషన్లు వేశారు. విజయవాడ తూర్పులో మొత్తం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ అభ్యర్థిగా గద్దె రామ్మోహన్ తరఫున ఆయన సతీమణి అనూరాధ, గద్దె కుమారుడు క్రాంతికుమార్ కూడా నామినేషన్లు వేశారు. మైలవరం అసెంబ్లీకి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులుగా వేములపల్లి పృథ్వీ, వేల్పూరి కనకదుర్గాదేవి ఒక్కో సెట్ నామినేషన్ వేశారు. జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ అభ్యర్థిగా శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా కర్నాటి అప్పారావు నామినేషన్ వేశారు. నందిగామ, తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామినేషన్లు పడలేదు.



మాట్లాడుతున్న న్యాయాధికారి చిన్నంశెట్టి రాజు

పదవ అదనపు జిల్లా న్యాయాధికారి నరసింహమూర్తి బదిలీ

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 19 : మచిలీపట్నం పదవ అదనపు జిల్లా న్యాయాధికారిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై చిత్తూరు జిల్లా తిరుపతి యర్రచందనం ప్రత్యేక కోర్టు న్యాయాధికారిగా వెళుతున్న నరసింహమూర్తికి శుక్రవారం పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు వీడ్కోలు పలికారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బూరగడ్డ అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సిద్ధినేని సత్యసాయిబాబుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు, సింగలూరి శాంతిప్రసాద్, పరసా మధుసూధనరావు, అజ్మతున్నీసా, ఏవీఆర్ రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చంద్రశేఖరరావు, ప్రభుత్వ న్యాయవాది శీతాల ప్రసాద్, లంకిశెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

దుర్గారావు ఎక్కడ?

▸▸ నెల్లూరు జైలుకు సతీష్ కుమార్

▸▸ ప్రస్తుతం విజయవాడ జైల్లో ఉన్న నిందితుడు

▸▸ దుర్గారావు ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఎదురు చూపులు

▸▸ పోలీస్ స్టేషన్‌లో నిందితులు లేరని అడ్వకేట్ కమిషనర్ నివేదిక

(ఆంధ్రజ్యోతి - విజయవాడ) : గులకరాయి కేసులో రెండో నిందితుడిగా ఉన్న వేముల దుర్గారావు ఎక్కడున్నాడు? పోలీసులు రహస్య ప్రదేశంలో అతడిని విచారిస్తున్నారా? దుర్గారావు నోటి నుంచి పెద్ద నేత పేరు చెప్పించాలనుకుంటున్నారా? తాజాగా ఉదయిస్తున్న ప్రశ్నలు ఇవి. ఈనెల 13న అజిత్‌సింగ్‌నగర్‌లోని వివేకానంద స్కూల్ వద్ద సీఎం జగన్‌పై జరిగిన దాడి కేసులో వేముల సతీష్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. సతీష్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్న తర్వాత వేముల దుర్గారావు ఎక్కడున్నాడన్నది ప్రశ్నార్థకంగా మారింది. అతడి కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్నారు. తన భర్త ఆచూకీ తెలపాలని దుర్గారావు భార్య శాంతి రోదిస్తోంది. మరోపక్క తండ్రి మూడు రోజులుగా కానరాకపోవడంతో పిల్లలు కన్నీరు పెట్టుకుంటున్నారు. సతీష్‌కుమార్‌ను కోర్టులో గురువారం హాజరుపర్చడంతో దుర్గారావును శుక్రవారం హాజరుపరుస్తారని భావించారు. ఇది జరగలేదు. దుర్గారావును ఒక రహస్య ప్రదేశంలో పోలీసులు విచారిస్తున్నట్టు సమాచారం. శనివారం గానీ, సోమవారంగానీ దుర్గారావును కోర్టులో హాజరుపరిచే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. రాయికేసులో పోలీసులు లింక్‌లు కలుపుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సతీష్‌కుమార్‌తో దుర్గారావు పేరు చెప్పించారని, ఇప్పుడు అతడితో పెద్ద నాయకుడి పేరు చెప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

నెల్లూరు జైలుకు సతీష్

కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న సతీష్‌కుమార్‌ను నెల్లూరులోని జైలుకు తరలించబోతున్నారు. మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి కోర్టు సతీష్‌కుమార్‌కు మే రెండో తేదీవరకు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. అతడిని నెల్లూరు జైలుకు తరలించాలని ఆదేశించింది. ప్రస్తుతానికి సతీష్ విజయవాడలోని జిల్లా జైలులో ఉన్నాడు. ఇక్కడి నుంచి శుక్రవారం తరలిస్తారని ప్రచారం జరిగినా ఎస్కార్ట్ సమస్య కారణంగా తరలించలేదని సమాచారం. మైనర్ల కోసం న్యాయవాది అబ్దుల్ సలీం దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు నియమించిన అడ్వకేట్ కమిషనర్ నివేదికను అందజేసింది. సతీష్‌తో పాటు నలుగురు మైనర్లు, టీడీపీ కార్యకర్త వేముల దుర్గారావును అదుపులోకి తీసుకున్నారు. వాళ్ల ఆచూకీ తెలపాలని కోర్టులో సెర్చ్ వారెంట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఏర్పడిన అడ్వకేట్ కమిషనర్ అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. స్టేషన్‌లో ఎవరూ లేరని నివేదికలో పేర్కొన్నట్టు సమాచారం. సతీష్‌ను కోర్టులో హాజరుపరచిన రోజే పోలీసులు మిగిలిన నిందితుల(మైనర్లు)ను ఇళ్లకు పంపేశారు. దుర్గారావును మాత్రం ఇంటికి పంపలేదు.



ఏ పార్టీకి ఎన్ని విజయాలు?

విజయవాడ తూర్పు నియోజకవర్గం 1962లో ఏర్పడింది. మొత్తం 12 సార్లు జరిగిన ఎన్నికల్లో చూస్తే 1962నుంచి 2019 వరకు చూస్తే కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 7సార్లు గెలుపొందింది. 3సార్లు టీడీపీ, ఒకదఫా బీజేపీ, మరో దఫా ప్రజారాజ్యం గెలుపొందింది. ఈ నియోజకవర్గం 2సార్లు భౌగోళిక మార్పులను సంతరించుకుంది. విజయవాడ సెంట్రల్ ఒకసారి, పెనమలూరు ప్రాంతం విడివడటం రెండోసారి జరిగింది. ఈ మార్పుల తరువాత విజయవాడ తూర్పు నియోజకవర్గం మాత్రం టీడీపీ కంచుకోటగా మారింది. 2009 లో తప్పిస్తే 2014, 2019లో టీడీపీ వరుస విజయాలను చవిచూసింది.

కాకలు తీరిన నేతలు తలపడిన నియోజకవర్గం :

తూర్పు నుంచి ఎందరో కాకలు తీరిన నేతలు తలపడ్డారు. నగరానికి చెందిన తొలితరం నేత చలసాని వెంకటరత్నం పోటీ చేసి ఓటమి చెందారు. నగరానికి చెందిన దేవినేని నెహ్రూ కూడా ఓటమి చెందారు. నగరానికి చెందిన టీవీఎస్ చలపతిరావు మొదటి ఎన్నికల్లో గెలుపొందారు. టీడీపీకి వెన్నుపోటు పొడిచిన నాదెండ్ల భాస్కరరావు 1978లో ఇక్కడి నుంచి పోటీ చేయగా 1985లో వంగవీటి మోహనరంగా పోటీ చేశారు. తర్వాత ఆయన సతీమణి వంగవీటి రత్నకుమారి రెండు దఫాలు గెలిచారు.ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు ఇక్కడి నుంచే గెలుపొందారు. అడుసుమిల్లి జయప్రకాష్, వై రాజగోపాలరావు, బీఎస్ జయరాజ్, వంగవీటి రాధాకృష్ణ, ఐలాపురం వెంకయ్య, కామేశ్వరి తూర్పు నుంచి పోటీ చేశారు.

రూలర్.. అయ్యదేవర

ఉమ్మడి ఆంధ్రా తొలి సభాపతి



వెంగళ్రాజపురం: మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయి నూతనంగా ఏర్పడ్డ ఆంధ్రప్రదేశ్ తొలి శాసన సభకు అయ్యదేవర కాళేశ్వరరావు తొలి సభాపతిగా ఎన్నికయ్యారు. విజయవాడ దక్షిణ నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఆయన జన్మస్థలం నేటి ఎన్టీఆర్ జిల్లా నందిగామ. లక్ష్మయ్య, వరలక్ష్మమ్మ దంపతులకు 1981లో జన్మించాడు. 1901లో బీఏ పాసై నోబుల్ కళాశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశాడు. మద్రాసు విశ్వ విద్యాలయంలో బీఎల్ పరీక్ష పాసై విజయవాడలో న్యాయవాదిగా పనిచేశారు. జమిందారీ చట్టాల్లో పరిజ్ఞానం ఉన్న ఆయన పలువురు జమిందారులకు న్యాయవాదిగా పనిచేశారు. వేదాంతం, చరిత్ర రాజకీయ నేపథం వంటి అనేక రచనలు చేశారు. విజయవాడలో రామమోహన గ్రంథాల యం ఏర్పాటుకు సాయం చేశారు. విజయవాడ పురపాలక సంఘానికి అధ్యక్షుడిగా పనిచేశారు. మద్రాసు రాష్ట్రంలో మద్రాసు శాసన సభ చీఫ్ విప్‌గా పనిచేశారు.

మద్రాసు రాష్ట్రంలో..

1939లో మద్రాసు శాసన సభకు కాంగ్రెస్ పార్టీ తరుపున విజయవాడ - బందరుకు ప్రాతినిధ్యం వహించాడు. మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి రాజగోపాలాచారి కార్యదర్శిగా పనిచేశాడు. 1946లో విజయవాడ నుంచి గెలిచిన ఆయన ప్రకాశం పంతులు పక్షంలో ఉన్నాడు.

మార్పులకు శ్రీకారం

బ్రిటీష్ ఇండియాలో మద్రాసు రాష్ట్రంలో ఉన్నపుడే మద్యపాన నిషేధ చట్టం, సేల్స్ టాక్స్, హరిజన దేవాలయ ప్రవేశ చట్టాల రూపకల్పనలో ఆయన పాల్గొన్నాడు.

సభాపతిగా

1956 నుంచి 1962 వరకు ఆంధ్రప్రదేశ్ తొలి శాసనసభకు సభాపతిగా ఉన్నారు. 1959 డిసెంబర్ 14న శాసనసభలో తెలుగుభాషలోనే మాట్లాడాలని రూలింగ్ ఇచ్చారు. 1961 ఆగస్టు 11న సభాపతి అనుమతి లేకుండా సభలో ఎవరైనా ఎలాంటి ప్రకటనలు, ప్రసంగాలు చేయకూడదని రూలింగ్ ఇచ్చారు. 1962లో తిరిగి శాసన సభకు ఎన్నికైనా

తూర్పున

- ఈ ఎన్నికల్లో గద్దె రామ్మోహన్ గెలిస్తే హ్యాట్రిక్
- టీడీపీ అభ్యర్థిగా నాలుగోసారి బరిలోకి
- 3 ఓటముల తర్వాత విజయం కోసం అవినాష్ పోరాటం
- వైసీపీ అభ్యర్థిగా మొదటిసారి బరిలోకి

యుద్ధమే..!

కాకలు తీరిన రాజకీయ ఉద్ధండులు తలపడిన గడ్డ! పార్టీలు ఏవైనా ప్రజాభిమానం చూపి, పేదల పక్షం వహించే వారిని అక్కున చేర్చుకున్న నియోజకవర్గం. విలక్షణ, విజ్ఞత కలిగిన ఓటర్లకు పెట్టింది. పేరు విజయవాడ తూర్పు నియోజకవర్గం. నాటి ఉమ్మడి విజయవాడ నియోజకవర్గం నుంచి విడివడిన తర్వాత రెండు దఫాలు విజయవాడ దక్షిణ నియోజకవర్గంలో అంతర్భాగంగా ఉండి తర్వాత విజయవాడ తూర్పుగా అవతరించింది. ప్రస్తుతం పదమూడోసారి ఈ నియోజకవర్గంలో ఎన్నికలు జరగబోతున్నాయి. గత రెండు ఎన్నికల్లో భారీ విజయాలను చవిచూసి, హ్యాట్రిక్ సాధించేందుకు తెలుగుదేశం పార్టీ తరపున గద్దె రామ్మోహన్ బరిలో నిలవగా వైసీపీ తరపున మాజీ మంత్రి దేవినేని నెహ్రూ తనయుడు దేవినేని అవినాష్ మొదటిసారిగా తూర్పు బరిలో ప్రత్యర్థిగా తలపడుతున్నారు. రాజకీయ చైతన్యం కలిగిన తూర్పు నియోజకవర్గ ఓటర్లు ఈ దఫా ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారన్నది ఆసక్తికరం.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ








- 1962లో ఆవిర్భావం, 2009లో మారిన నియోజకవర్గ చిత్రం
- పునర్విభజన తర్వాత 'టీడీపీ'కి కంచుకోట
- 12 ఎన్నికల్లో ప్రజాపక్షం వహించే వారికే పెద్దపీట

తూర్పున నెలకొన్న సమస్యలు :

నియోజకవర్గంలో అతిపెద్ద సమస్య వరద ముంపునకు 'రక్షణ గోడ'తో పరిష్కారమైనా ఇంకా చాలా సమస్యలే ఉన్నాయి. ప్రధానంగా గుణదల ప్రాంతంలో కొండ ప్రాంతాలు ఎక్కువ. అక్కడ నివశిస్తున్న వారికి మౌలిక సదుపాయాలు లేవు. మెట్లు, రోడ్లు లేకపోవటం, మంచినీటి కష్టాలు ఎదుర్కోవటం ఇబ్బందిగా మారాయి. పటమట ప్రాంతంలో ఆక్రమణలు, ఉద్యానవనాలు ఏర్పాటు కాకపోవటం వంటివి ఉన్నాయి. ఆసియాలోనే రెండో అతిపెద్ద ఆటోనగర్ ఇక్కడే ఉండటం సమస్యాత్మకంగా మారింది. జనావాసాలు చుట్టూ విస్తరించటం వల్ల ఆటోనగర్‌ను తరలించాలన్న డిమాండ్ ప్రజల నుంచి బలంగా వస్తోంది. షెడ్లకు వచ్చే వాహనాల రాకపోకలతో జాతీయ రహదారులపై నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. భవిష్యత్తులో అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉంది. సంఘాలు కూడా ఈ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయి. ఆటోనగర్ సమస్యకు అందరి ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపకపోతే ఖచ్చితంగా భవిష్యత్తులోనైనా ఎన్నికల ఫలితాలపై ప్రతిబింబించే పరిస్థితులు వస్తాయి. పటమట, కష్టలంక ప్రాంతాల్లో ఆక్రమణలు స్థానిక ప్రజలకు ఇబ్బందిగా మారాయి. దోమల సమస్యతో పాటు, డ్రెయినేజీ సమస్యలను ప్రజలు ఏకరువు పెడుతున్నారు.

ఈసారీ ద్విముఖ పోరే..!

తూర్పులో ఈ దఫా ద్విముఖ పోటీ నెలకొంది. వరుసగా 2 సార్లు విజయకేతనం ఎగురవేసి హ్యాట్రిక్ దిశగా అడుగులు వేస్తున్న గద్దె రామ్మోహన్ ఈ సారి తెలుగుదేశం - జనసేన- బీజేపీ కూటమి తరపున రంగంలో నిలవగా వైఎస్ఆర్‌సీపీ తరపున మొదటి సారి దేవినేని అవినాష్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్, వామపక్షాల అభ్యర్థి రంగంలో ఉన్నప్పటికీ గత ఎన్నికల మాదిరిగానే టీడీపీ కూటమి, వైసీపీ మధ్య ద్విముఖ పోటీయే తప్ప త్రిముఖ పోటీ లేదు. గద్దె రామ్మోహన్ పోటీ చేయటం ఇది నాలుగోసారి. 2009లో ఓటమి చెందినా 2014, 2019లో గెలుపొందారు. గత ఎన్నికల్లో జనసేన కూడా రంగంలో నిలిచింది. ఆ పార్టీ తరపున పోటీ చేసిన బత్తిన రాము గణనీయంగా 30వేల పైచిలుకు ఓట్లు సాధించారు. ఈసారి టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థిగా గద్దె రామ్మోహన్ బరిలో ఉన్నారు. దీనికి తోడు గత ఎన్నికల్లో తన ప్రత్యర్థిగా వైసీపీ తరపున పోటీ చేసిన బొప్పన భవకుమార్ ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరి గద్దెకు మద్దతు ఇస్తున్నారు.గద్దె రామ్మోహన్ తన రాజకీయ ప్రస్థానాన్ని గన్నవరం నియోజకవర్గం నుంచి ప్రారంభించారు. 1994లో స్వతంత్రంగా పోటీ చేసి గెలుపొంది టీడీపీలో చేరారు. 1999లో విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2004లో కంకిపాడు నుంచి పోటీ చేసి దేవినేని నెహ్రూపై ఓడిపోయారు. 2009లో గద్దెతో పాటు ఉద్దండుడు దేవినేని నెహ్రూ తలపడ్డారు. ప్రజారాజ్యం పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే యలమంచిలి నాగేశ్వరరావు తనయుడు యలమంచిలి రవి చాప కింద నీరులా ఇద్దరినీ ఓడించారు. ఆ తరువాత 2014, 2019 ఎన్నికల బరిలో నిలిచి విజయదుందుభి మోగించారు. ఎన్నికల్లో గెలిస్తే ఆయన హ్యాట్రిక్ సాధిస్తారు. ఇకపోతే వైసీపీ తరపున దేవినేని అవినాష్ మొదటిసారిగా ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. 2014లో విజయవాడ పార్లమెంట్‌కు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. గత ఎన్నికల్లో టీడీపీ తరపున గుడివాడ నుంచి పోటీ చేసి ఓటమి చెందిన తర్వాత వైసీపీలో చేరారు. ఈ సారి వైసీపీ తరపున పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసిన బత్తిన రాము వైసీపీలో చేరారు. ఆయనతో పాటు, రవి తనకు సహకరిస్తే గెలుపు సాధించగలమని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. మరి ఓటర్లు ఏం తీర్పును ఇస్తారో వేచి చూడాల్సిందే.



విజయవాడ తూర్పున విజేతలు వీరే :

సం..	విజేత	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ	మెజారిటీ
1967	టీవీఎస్ చలపతిరావు	కాంగ్రెస్	కె.రాజగోపాలరావు	సీపీఐ	8485
1972	డి.రామారావు	కాంగ్రెస్	చలసాని వెంకటరత్నం	సీపీఐ	7335
1978	నాదెండ్ల భాస్కరరావు	కాంగ్రెస్	బి.అప్పారావు	జనతా	3114
1983	ఎ.జయప్రకాశ్	టీడీపీ	కామేశ్వరి	కాంగ్రెస్	14876
1985	వీఎం రంగారావు	కాంగ్రెస్	వై.రాజగోపాలరావు	టీడీపీ	3130
1989	వంగవీటి రత్నకుమారి	కాంగ్రెస్	ఎన్.శివరామప్రసాద్	టీడీపీ	25328
1994	వంగవీటి రత్నకుమారి	కాంగ్రెస్	బీఎస్ జయరాజ్	టీడీపీ	16205
1999	కోట శ్రీనివాసరావు	బీజేపీ	ఐలపురం వెంకయ్య	కాంగ్రెస్	6076
2004	వంగవీటి రాధాకృష్ణ	కాంగ్రెస్	ఏలేశ్వరపు నాగకనక జగన్మోహన్‌రాజు	బీజేపీ	26711
2009	యలమంచిలి రవి	పీఆర్పీ	దేవినేని రాజశేఖర్ (నెహ్రూ)	కాంగ్రెస్	190
2014	గద్దె రామ్మోహనరావు	టీడీపీ	వంగవీటి రాధాకృష్ణ	వైసీపీ	15503
2019	గద్దె రామ్మోహనరావు	టీడీపీ	బొప్పన భవకుమార్	వైసీపీ	15164

శభాష్.. ఓటరన్నా..!



బ్రిటీష్ ప్రభుత్వ దాస్యశృంఖలాల నుంచి బంధ విముక్తులైనా, స్వరాజ్యం సాధించి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అనుభవిస్తున్నా.. నేటికీ దేశం అభివృద్ధికి ఆమడదూరంలోనే ఉంది. మన రాజకీయ నేతలు ఎన్నికల్లో మన ఓటును నోటుతో కొనుగోలు చేసి అభివృద్ధి అనేది మన దరిని చేరకుండా చేస్తున్నారు. ఇలాంటి దుస్థితి మార్చాలని ఎంతోమంది ఎన్నో రకాలుగా పోరాడుతున్నారు. ఆ కోవకే ఈ ఇంటి యజమాని చేరుతున్నారు. పటమటలోని వాసవీనగర్‌లో ఓ ఇంటి యజమాని వచ్చే ఎన్నికల్లో నా ఓటు కొనగలిచే ధనవంతుడు ఈ రాష్ట్రంలోనే లేడంటూ ఇంటి ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ఓటర్లను చైతన్యవంతుల్ని చేస్తున్నారు.

ఆక్వాకు ఏదీ ఆసరా..!

- నిబంధనల పేరుతో కొందరికే విద్యుత్ సబ్సిడీ
- విద్యుత్ బిల్లులు చెల్లించలేక సాగును వదిలేస్తున్నరైతులు

రాష్ట్రంలో అత్యధికంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టే ఆక్వా పరిశ్రమకు ప్రభుత్వ చేయూత అందకపోవటంతో రైతులు నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు. గత టీడీపీ ప్రభుత్వం యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ. 2కే పరిమితం చేయగా కృష్ణాజిల్లా వ్యాప్తంగా దాదాపు 98వేల ఎకరాల్లో 70వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతూ ఉండేది. 2018లో రూ.2లుగా ఉన్న ఆక్వా విద్యుత్ బిల్లులను మరోసారి ఇంకా తగ్గిస్తూ రూ.1.50 లకు యూనిట్ విద్యుత్‌ను అందించేలా జీవో తెచ్చింది. తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2021 వరకు ఇదే విధానాన్ని కొనసాగించినా తరువాత ఆక్వా జోన్ వ్యవస్థను తీసుకు వచ్చి కొందరికే విద్యుత్ సబ్సిడీని పరిమితం చేయటంతో చిన్న, సన్నకారు రైతులు సబ్సిడీని పొందలేని పరిస్థితి నెలకొంది.

అవనిగడ్డ: రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం నూతన మత్స్య విధానం పేరుతో తీసుకువచ్చినఆక్వా జోన్ వ్యవస్థ ఆక్వా రైతులకు అప్పటివరకు అందుతున్న విద్యుత్ సబ్సిడీని దూరం చేసింది. గతంలో ఎలాంటి భూములైనా కేటగిరి 5 కింద విద్యుత్ సబ్సిడీ ఇస్తుండగా నూతన మత్స్య విధానంతో ఏడబ్ల్యుడీ భూములు, పోరంబోకు భూములు, అనాధీన భూములు, ఎసైన్‌మెంట్ భూముల్లో తవ్విన రొయ్యల చెరువులకు విద్యుత్ సబ్సిడీ అందకుండా పోయింది. తీరప్రాంత గ్రామాలను ఆక్వా జోన్లలో చేర్చకపోవటంతో వేలాది ఎకరాల్లోని రొయ్యల, చేపల చెరువులకు సబ్సిడీ అందకుండా పోయింది. ఉదాహరణకు నాగాయలంక మండలం కమ్మనమోల రెవెన్యూ పరిధిలో దాదాపు 3,500 ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుఉతుండగా నూతన మత్స్య విధానంలో ఈ రెవెన్యూ పరిధిని నాన్ ఆక్వాజోన్‌లో పెట్టటంతో విద్యుత్ బిల్లులు తడిసి మోపెడవుతున్నాయి. ఏటిమోగ రెవెన్యూ పరిధి ఆక్వా జోన్‌లో ఉండగా అక్కడి సాగయ్యే చెరువుల్లో అత్యధిక భాగం ఏడబ్ల్యుడీ భూములు, ఎసైన్‌మెంట్ భూములు కావటంతో ఉన్న 95 విద్యుత్ మీటర్లలో కేవలం 10 మీటర్లకు మాత్రమే విద్యుత్ సబ్సిడీ అందుతోంది. దీనికి తోడు పదెకరాలలోపని నిబంధన పెట్టారు. దీంతో మరికొంతమంది రైతులు సబ్సిడీ పొందలేకపోతున్నారు. కృష్ణా జిల్లాలో ప్రధాన ఆక్వా పోకెట్ అయిన దివి ప్రాంతంలోని నాగాయలంక, కోడూరు, అవనిగడ్డ మండలాల్లో మొత్తం 1635 కేటగిరి-5 కింద విద్యుత్ మీటర్లు అందగా కేవలం 797 మీటర్లకు మాత్రమే విద్యుత్ సబ్సిడీ అందుతోంది. దీంతో చాలామంది వనామీ సాగును వదిలి వేస్తున్నారు.



నాగాయలంక మండలంలో సాగవుతున్న రొయ్యల చెరువులు



చెరువుల వద్ద ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచిన జనరేటర్

సబ్సిడీక తప్పని ట్రూ అప్ చార్జీలు

కృష్ణాజిల్లా వ్యాప్తంగా 98వేల ఎకరాల్లో ఆక్వాసాగు జరుగుతుండగా మొత్తం 8031 విద్యుత్ మీటర్లు కేటగిరి-5 కింద నమోదయ్యాయి. వీటిలో కేవలం 4500 విద్యుత్ మీటర్లకు మాత్రమే సబ్సిడీ అందుతుండగా సబ్సిడీ అందే రైతులకు ట్రూ అప్ చార్జీలు మాత్రం తప్పటం లేదు. నాగాయలంక మండలానికి చెందిన ఓ రైతుకు రూ.50,031 కాగా అందులో సబ్సిడీ కింద రూ.13,500 మాత్రమే వచ్చాయి. పైగా ట్రూ అప్, సర్దుబాటు, ఇతర చార్జీలు కలుపుకొని మొత్తం 13,200 కట్ అవగా కేవలం రూ.300 మాత్రమేనని సబ్సిడీ అందిందని సదరు రైతు వాపోతున్నాడు. జిల్లావ్యాప్తంగా ఇదే ప్రధాన సమస్యని రైతులు అభిప్రాయపడుతున్నారు.

అందరికీ సబ్సిడీ: కూటమి హామీ

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఆక్వా పరిశ్రమకున్న స్థానాన్ని దృష్టిలో పెట్టుకుని తాము అధికారంలోకి వస్తే గతంలో మాదిరి ఆక్వా చెరువులన్నింటికీ సబ్సిడీపై విద్యుత్‌ను అందిస్తామని ఇటీవల మచిలీపట్నంలో జరిగిన బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటించటమే కాక మ్యానిఫెస్టోలోనూ పొందుపరుస్తామని ప్రకటించారు. నెల్లూరు మొదలు శ్రీకాకుళం వరకు ఉన్న తీరం వెంబడి పెద్ద ఎత్తున సాగుతున్న ఆక్వా పరిశ్రమకు గతంలో అందే సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తగ్గించిందో అర్థం కావటం లేదని మత్స్య, విద్యుత్ శాఖ సిబ్బంది చెబుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఆక్వా జోన్‌లో లేదని సబ్సిడీ ఎత్తివేశారు.
విశ్వనాథపల్లి భిక్షం, సంగమేశ్వరం



నాగాయలంక మండలం కమ్మనమోల రెవెన్యూ పరిధిలోని కమ్మనమోల, సంగమేశ్వరం, నాలి గ్రామాలు అనాదిగా రొయ్యల సాగుపైనే ఆధారపడ్డాయి. ఈ ప్రాంతాన్ని నాన్ ఆక్వాజోన్‌గా పెట్టటంతో నాలుగేళ్లుగా ఈ మూడు గ్రామాలకు విద్యుత్ సబ్సిడీ అందట్లేదు. ఈ ప్రాంతంలోని రైతులంతా రెండుమూడు ఎకరాల లోపు వారే. ముగ్గురు, నలుగురు కలిపి ఒక్కో మీటరు పెట్టించుకొని సాగు చేసుకుంటుంటే సబ్సిడీ ఎత్తివేయటంతో ఒక్కో మీటరు పైనా నెలకు రమారమి రూ. 15,000లకు పైగా భారం పడుతోంది.

బిల్లులు భారమై వనామీ సాగు వదిలేశా
● ముప్పరాజు శ్రీనివాసరావు, ఆక్వారైతు, నాగాయలంక



వనామీ సాగుకు ఎక్కువ సమయం పాటు ఏరియేటర్లను ఆడించాల్సి ఉండటంతో నెలకు తాను సాగు చేసే 8 ఎకరాలకు గాను దాదాపు రూ.25వేల నుంచి రూ.30వేల వరకు విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. బిల్లులు భారమై రెండేళ్లుగా వనామీ సాగును వదిలేసి టైగర్ రొయ్యల సాగును మొదలుపెట్టా.ఇప్పుడు నెలకు రూ.12,000తో పనైపోతుంది. ఆక్వాజోన్‌తో సంబంధం లేకుండా మళ్లీ పాత విధానాన్ని ప్రవేశపెడితే తనలాంటి చిన్న రైతులకు ఉపయోగం ఉంటుంది.

23 నుంచి తేలప్రోలు రంగమ్మ తిరునాళ్ల

ఉంగుటూరు, ఏప్రిల్ 19 : తేలప్రోలులో కొలువైవున్న రంగమ్మ పేరంటాలు మహోత్సవాలు (తిరునాళ్ల) ఈ నెల 23 నుంచి 26వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వారసులైన జక్కా సోదరులు తెలిపారు. రైతుల ఇలవేల్పుగా కొలిచే రంగమ్మ పేరంటాలు భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, మహిమగల తల్లిగా ప్రసిద్ధి పొందిందన్నారు. తిరునాళ్లకు వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జక్కా చంద్రశేఖర్, ఉదయ్‌కుమార్, రమేష్ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	128, 137, 148
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర
విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.15

బోరుబావిలో పడిన యువకుడు

● అగ్నిమాపక సిబ్బంది సాయంతో బయటకు లాగిన పోలీసులు


అపస్మారకస్థితిలో పవన్

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 19 : బొమ్ములూరులోని బోరుబావిలో యువకుడు పడిపోయిన ఘటన గురువారం రాత్రి జరిగింది. బొమ్ములూరుకు చెందిన కత్తుల పవన్ సబ్‌స్టేషన్ దగ్గరలోనే ఉన్న పొలంలోని 160 అడుగుల లోతుగల బోరుబావిలో పడిపోయాడు. పడిపోయిన వ్యక్తి అరుపులకు దగ్గరలోని రైతులు బావి వద్దకు వచ్చి ఎవరో పడిపోయారని పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బంది సహకారంతో తాళ్లతో లాగి పవన్‌ను బయటకు తీసుకువచ్చారు. సకాలంలో స్పందించి ఘటనా స్థలానికి వచ్చి వ్యక్తి ప్రాణాలను కాపాడిన ఫైర్ ఆఫీసర్ రామ్మోహనరావు, ఎస్సై జనార్దన్‌లను స్థానికులు అభినందించారు. అర్ధరాత్రి పూట ఆప్రదేశానికి పవన్ ఎందుకు వచ్చాడు, నూతిలో ఎందుకు దిగాల్సి వచ్చిందనే కోణంలో రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. కొంత కాలంగా బోరుబావుల వద్ద విద్యుత్ తీగలు చోరీ జరుగుతుండటం, రైతుల ఫిర్యాదు మేరకు తీగల చోరీ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీపీఐ నాయకురాలు చిట్టెమ్మ మృతి


చిట్టెమ్మ (ఫైల్)

పెనమలూరు, ఏప్రిల్ 19 : సీనియర్ సీపీఐ నాయకురాలు మరీదు చిట్టెమ్మ (90) శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు. కుమారుడు, భర్త గతంలోనే మృతి చెందారు. చిట్టెమ్మ కంకిపాడు, పెనమలూరు ప్రాంతంలో సీపీఐలో కీలక పాత్ర పోషించారు. విషయం తెలుసుకొన్న సీపీఐ నాయకులు కేవీవీ ప్రసాద్, వెలగపూడి ఆజాద్, నార్ల వెంకటేశ్వరరావు, జమలయ్య, టీ తాతయ్య, మున్నంగి నరసింహరావు, బాలస్వామి, పోతురాజు, తాతినేని రమేష్, త్రిమూర్తులు నివాళులర్పించారు.

ఆదర్శనీయుడు పాల్ హారీస్


పండ్లు పంపిణీ చేస్తున్న రోటరీయన్‌లు

గన్నవరం, ఏప్రిల్ 19 : అందరికీ ఆదర్శనీయుడు పాల్ పి.హరీస్ అని రోటరీక్లబ్ గన్నవరం అధ్యక్ష కార్యదర్శి జాస్తి విజయభూషణ్‌కుమార్, నర్రా సీతారామారావు అన్నారు. చిన అవుటపల్లి పుణ్యా చారిటీస్ వృద్ధాశ్రమం వద్ద రోటరీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు పాల్ పి.హరీస్ జయంతిని శుక్రవారం నిర్వహించి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. రోటరీయన్‌లు గన్నే వెంకట్రావు, ప్రసాద్, జి.రవిబాబు పాల్గొన్నారు.

పసుపుమయం

●బోడె ప్రసాద్ నామినేషన్‌కు పోటెత్తిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు
●పోరంకి నుంచి బందరు రోడ్డు పొడవునా హారతులిచ్చిన అభిమానులు

పెనమలూరు, ఏప్రిల్ 19 : బోడె ప్రసాద్ నామినేషన్ సందర్భంగా జరిగిన ర్యాలీతో బందరు రోడ్డు పసుపుమయంగా మారింది. పోరంకి టీడీపీ కార్యాలయం నుంచి నామినేషన్ వేయడానికి పాదయాత్రగా పది గంటలకు బయలు దేరిన బోడె ప్రసాద్ పోరంకి సెంటరుకు చేరుకోవడానికి అరగంటకు పైగా సమయం పట్టింది. పోరంకి సెంటర్ నుంచి పెనమలూరు వరకు వందల సంఖ్యలో అభిమానులు నిరీక్షించి శుభాకాంక్షలు తెలిపారు. మార్గ మధ్యంలో మహిళలు బోడె ప్రసాద్‌కు హారతులిచ్చారు. బోడె కుమారుడు వెంకట్రామ్ భారీ టీడీపీ జెండాను ఊపుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ర్యాలీతో ఆగిన ట్రాఫిక్‌ను బందరు రోడ్డులో సీఐ టీవీవీ రామారావు తన సిబ్బందితో నియంత్రించారు. పెనమలూరు సెంటరులో పార్టీ అభిమాని కిలారు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు బోడెను భారీ గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో సంగెపు రంగారావు, ఆచంట వెంకటచంద్ర, కొమ్మినేని వెంకటేష్, వల్లభనేని నాని, దేవినేని రాజా, సూదిమళ్ల రవీంద్ర, వెనిగళ్ల కుటుంబరావు, జంపాన గుర్నాథం, అనంతనేని ఆజాద్, మొక్కపాటి శ్రీనివాస్, శొంఠి శివరాంప్రసాద్, పాదాల ప్రభాకర్, తుమ్మల రాంకుమార్, పీతా గోపీచంద్, పోలవరపు బాబీ, నర్రాచంటి, దోనెపూడి రవికిరణ్, అంగిరేకుల మురళి, మునునూరు శ్రీనివాసరావు, మునునూరి శ్రీధర్, గుజ్జర్లపూడి బాబూరావు, నిర్మల్, వడ్లమూడి శుభశేఖర్, తుమ్మల హరికృష్ణ, ఉయ్యూరు మహేష్, కొండా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచార రథంపై బోడెతో పాటు బాలశౌరి, కొనకళ్ల, వంగవీటి రాధా, పంచుమర్తి అనురాధ, వైవీబీ రాజేంద్రప్రసాద్, వెలగపూడి, అనుమోలు


బోడె ప్రసాద్‌ను గజమాలతో సత్కరిస్తున్న కిలారు వెంకటేశ్వరరావు తదితరులు

నియోజకవర్గ అభివృద్ధికి బోడె అవసరం..

పెనమలూరు నియోజకవర్గ అభివృద్ధికి బోడె ప్రసాద్ అవసరమని టీడీపీ నాయకులు ఆళ్ల గోపాల కృష్ణ అన్నారు. శుక్రవారం నామినేషన్ సందర్భంగా ఆయన బోడెను కలిసి ఆంజనేయస్వామి ఆశీస్సులు, జ్ఞాపికను అందించి మాట్లాడారు. హనుమాన్‌జంక్షన్‌లోని ఆంజనేయస్వామి వద్ద ప్రత్యేక పూజలు చేసి నామినేషన్ వేస్తున్న బోడె ప్రసాద్ వద్దకు వచ్చి ఆంజనేయ స్వామి ఆశీర్వాదాలు అందించినట్లు తెలిపారు. పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజలు బోడె ప్రసాద్‌ను ఎన్నుకోవాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి..


యనమలకుదురులో ఎన్నికల ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికి టీడీపీ కూటమి అభ్యర్థి బోడె ప్రసాద్‌ను గెలిపించాలని టీడీపీ నేత మొక్కపాటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం యనమలకుదురులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సైకో జగన్ ఐదేళ్ల పాలనలో నియోజకవర్గం ముప్పై ఏళ్ల వెనక్కినెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత, రైతులు, మహిళలు, కూలి పనులకు వెళ్లేవారు తీవ్రంగా నష్టపోయారని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బోడె ప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పండుల రజిని, కొండ, బిచాలి, రమేష్, సరస్వతి, షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి ఓటేస్తే అవస్థలు పడతాం..

కంకిపాడు : అవినీతి పరులకు ఓటేస్తే అవస్థలు పడతారని పెనమలూరు టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని దావులూరులో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బోడె ప్రసాద్‌కు దావులూరు గ్రామస్థు లు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేశామన్నారు. ఉచిత ఇసుక, కార్పొరేషన్ల ద్వారా పేదలకు పనిముట్లు, ఉపాధికి అవసరమైన ఆర్థిక సాయం చేశామని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడిందని, అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుదిమళ్ల రవీంద్ర, జల్లి కోటేశ్వరరావు, సెంగెపు రంగారావు, పితా గోపీచంద్, కందుల రాజేష్, పామర్తి రమేష్, గాలంకి వెంకటేశ్వరరావు, వల్లే విజయ్, పొనుగుమాటి శ్రీనివాసరావు, నత్తా నాంచారయ్య, కొప్పుపల సీతారామయ్య, లీలా రాజ్‌కుమార్, గంటా డానియేలు జనసేన పార్టీ నాయకులు ముప్పా రాజా, సుంకర శివ, బాయిన నాగరాజు, ముప్పా చంద్రశేఖర్, మేదండ్రావు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధి బాబుతోనే సాధ్యం..

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే మహిళాభివృద్ధి జరిగిందని ఈడుపుగల్లు సర్పంచ్ పందిపాటి ఇందిర అన్నారు. ఈడుపుగల్లులో శుక్రవారం నిర్వహించిన బాబూ ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీతోనే మహిళలకు ఆస్తి హక్కులో సమాన వాటా లభించిందన్నారు. అదే విధంగా మహిళలు తమ కాళ్లపై తాము నిలపడాలన్న ఉద్దేశంతోనే డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక సాయం అందించటం వంటి అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దేవినేని అనీల్ కుమార్, షేక్ షకార్ పాల్గొన్నారు.


ఈడుపుగల్లులో నిర్వహించిన కార్యక్రమంలో పందిపాటి ఇందిర, పార్టీ నాయకులు

ఘనంగా వేంకటేశ్వరస్వామి వ్రతం


సామూహిక వ్రతంలో భక్తులు

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 19 : స్థానిక నూజివీడు రోడ్డులోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వ్రతం ఆలయ అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు వేడుకగా నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వ్రతం జరిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


పరుగు పందెంలో క్రీడాకారులు

గన్నవరం, ఏప్రిల్ 19 : క్రీడలతోనే మానసిక ఉల్లాసం చేకూరుతుందని కళాశాల జాయింట్ డైరెక్టర్ అండ్ హెడ్ సీహెచ్ శేఖర్ అన్నారు. మండలంలోని సూరంపల్లి సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(సీపెట్) శుక్రవారం 2024 స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. శారీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కి కూడా 100 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, షార్ట్‌పుట్ టెన్నికాయిట్, క్రికెట్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. శివ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే అగ్ని ప్రమాదాల నివారణ

గన్నవరం, ఏప్రిల్ 19 : అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని గన్నవరం ఫైర్ ఆఫీసర్ ఎస్‌కె జాన్ అహ్మద్ అన్నారు. మండలంలోని చినఅవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల బోధన ఆస్పత్రిలో ఎమర్జెన్సీ వద్ద అగ్నిప్రమాదాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ జాన్ అహ్మద్ మాట్లాడుతూ అవగాహనతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఫైర్ సిబ్బంది సుధాకర్, సత్యారావు, క్రీస్తుదాసు, జీవీఎస్ నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జంక్షన్ అగ్నిమాపక సిబ్బంది స్టేషన్ పరిధిలోని మడిచర్ల, వసంతవాడ గ్రామాల్లో అగ్నిప్రమాదాల నివారణపై ప్రచారం చేస్తూ అవగాహన కల్పించారు. అగ్నిమాపకాధికారి రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో వసంతవాడ జడ్పీ హైస్కూల్, పీహెచ్‌సీ, మడిచర్ల గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.


అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్

త్యాగశీలి గౌతు లచ్చన్న

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు, ఏప్రిల్ 19 : నమ్మిన సిద్ధాంతానికి కడదాక కట్టుబడిని నిస్వార్థ ప్రజాసేవకుడు, త్యాగశీలి సర్దార్ గౌతు లచ్చన్న అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ కీర్తించారు. గౌతులచ్చన్న సేవాసమితి అధ్యక్షుడు కాగిత కొండ ఆధ్వర్యంలో శుక్రవారం లచ్చన్న 18వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్య క్రమానికి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై లచ్చన్న చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. టీడీపీ సగర సంఘ రాష్ట్ర కన్వీనర్ జంపన శ్రీనివాస్, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి, మైనారిటీ సెల్ కార్యదర్శి అజ్మతుల్లా, వీరంకి శివాజి, పామర్తి శివ, నర్రా శ్రీనివాసరావు, పరశురామయ్య, జంపాన నరసింహారావు తదితరులు పాల్గొని లచ్చన్నకు నివాళులర్పించారు.

పెనమలూరు : సర్దార్ గౌతు లచ్చన్న త్యాగాలకు మారుపేరని టీడీపీ బీసీ సెల్ నాయకులు శొంఠి శివరామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. గౌతు లచ్చన్న 18వ వర్ధంతి సందర్భంగా పోరంకి టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తన రాజకీయ గురువైన ఎన్జీరంగా గుంటూరు పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు లచ్చన్న తన శ్రీకాకుళం పార్లమెంటు స్థానానికి రాజీనామా చేసి రంగాను నిలబెట్టి గెలిపించిన త్యాగశీలి అని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోడె ప్రసాద్ హాజరయ్యారు. ముందుగా గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జువ్వాది రామకృష్ణ, సంగెపు రంగారావు, పీతా గోపీచంద్, అనుమోలు ప్రభాకరరావు, షేక్ బుజ్జి, పణుకూరు విక్రమ్, కొండవీటి శివయ్య, దేవినేని రాజా, తాడిశెట్టి వీరాస్వామి, రమేష్, ఆరేపల్లి దాసు పాల్గొన్నారు.


గౌతు లచ్చన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైవీబీ రాజేంద్రప్రసాద్, కాగిత కొండ

టీడీపీతోనే ప్రజా సంక్షేమం

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : ప్రజా సంక్షేమంతో కూడిన రాష్ట్రాభివృద్ధి టీడీపీ కూటమితోనే సాధ్యమని మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు అన్నారు. బొమ్ములూరు ఎస్సీ కాలనీలో శుక్రవారం టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఇంటింటి ప్రచారంలో యార్లగడ్డ సతీష్‌తో కలిసి పాల్గొన్నారు. సూపర్‌సిక్స్ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకురు తుందని ప్రజలకు వివరిస్తూ, అభ్యర్థుల గుర్తులను చూపుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేగే కృష్ణారావు, గొల్లపూడి ప్రసాదరావు, దయాల రాజేశ్వ రరావు, మూల్పూరి సాయికళ్యాణి, గండేపూడి నితీష్‌కుమార్, కాటూరి విజయభాస్కర్, జనసేన నాయకుడు వడ్డి శివనాగే శ్వరరావు, సింగవరపు సూర్యావతి, మాతంగి వెంకటేశ్వరరావు, కొల్లి చందు, గరికపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ : వైసీపీ పాలనలో నియోజక వర్గ అభివృద్ధి కుంటుపడిందని రానున్న ఎన్నికల్లో టీడీపీ కూటమికి అధికారమిస్తే నియోజకవర్గానికి పూర్వ వైభవం వస్తుందని టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఓగిరాల, టీడీపీ జంక్షన్ పట్టణ కమిటీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాపులపాడు గ్రామాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రజాగళం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమికి మద్దతుగా నిలవాలని, నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోంబాబు, సజ్జా చలమారావు, సాదరబోయిన సురేష్, కగ్గా జ్ఞానేష్, వీరమాచనేని సత్యప్రసాద్, గార్లపాటి రాజేశ్వరరావు, తోట మురళీధర్, మిక్కిలినేని మురళీ, చెరుకూరి హరికృష్ణ, దాసరి బెనర్జీ, సుజాత, కర్రా ప్రసాద్‌పాల్, తమిరి రమేష్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, షేక్ అహ్మద్, వరిగంజి కిషోర్, గుమ్మడి శేషగిరిరావు, పొట్లూరి ఫణి, యలమంచిలి వెంకటేశ్వరారావు, కడవకొల్లు నాగరాజు, గొట్టాపు వాసు పాల్గొన్నారు.


ఓగిరాలలో ప్రజాగళం


బొమ్ములూరులో ఇంటింటా టీడీపీ ప్రచారం

సైకో ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి

గన్నవరం : సైకో ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాల్సిన బాధ్యత టీడీపీ శ్రేణులపై ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న అన్నారు. పాత గన్నవరం లక్ష్మీ తిరుపతమ్మ ఆలయం సమీపంలో టౌన్ పార్టీ సమావేశం అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దొంతు చిన్న మాట్లాడుతూ, ఈ ఐదేళ్లలో జరిగిన దోపిడి ఎన్నడూ జరగలేదన్నారు. అన్ని వర్గాలను వైసీపీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. జగన్‌కు తగిన బుద్ధి చెప్పేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంక టేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిం డర్‌లు ప్రభుత్వం ఇస్తుందన్నారు. టీడీపీ నాయకులు పాలడుగు నాని, గూడపాటి తులసీ మోహన్, కాసన్నేని రంగబాబు, కొమ్మరాజు సుధీర్, మద్దినేని వెంకటేశ్వరరావు, పడమట రంగారావు, అజీస్‌ఖాన్, దేవినేని సులోచన రాణి, బుస్సే సరితాదేవి, అరుణకుమారి, అన్నే జ్యోతి, పీవీఎస్‌ఆర్ కృష్ణ, నల్లమోతు రమేష్, జాస్తి ఫణిశేఖర్, జాస్తి మురళీకృష్ణ, బీజేపీ, జనసేన నాయకులు నాదెండ్ల మోహన్, చిమట రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నాట్యం ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం



కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, కూచిపూడి సిద్ధేంద్ర కళాపీఠంలో ఎంపీఏ (మాస్టర్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్) నాట్య పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 17 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా వేదాంతం రామలింగ శాస్త్రి, ఎగ్జామినర్‌గా యేలేశ్వరపు పూర్ణచంద్రరావు వ్యవహరించారు. గాత్రం వెంకట దుర్గా భవాని, మృదంగం హరనాథ శాస్త్రి సహకరించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	128, 137, 148
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర
విజయవాడ జోన్ రైతు ధర రూ.4.15


పెదపట్నంలో కొల్లు రవీంద్ర సమక్షంలో టీడీపీలో చేరిన యువకులు


అర్తమూరులో కాగిత సమక్షంలో టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు


అచ్చెంపాలెంలో ప్రచారం చేస్తున్న బుద్ధప్రసాద్


సొర్లగొందిలో విస్తృత ప్రచారం చేస్తున్న మండలి కుటుంబ సభ్యులు

వైసీపీకి కౌంట్‌డౌన్

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 19 : మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం, జనసేన పార్టీల్లో చేరుతున్నారని, నియోజకవర్గంలో వైసీపీకి కౌంట్‌డౌన్ ప్రారంభమయిందని మాజీ మంత్రి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. బందరు మండలం పెదపట్నంలో శుక్రవారం రాత్రి 42 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. క్లస్టర్ ఇన్‌చార్జి లంకే శేషగిరి ఆధ్వర్యంలో జరిగిన దాసి విజయకుమార్, దాసి ప్రభుదాసు, దేవదత్తం, మందపాటి అజయ్, మందపాటి రాంబాబు, గడ్డం చంద్రయ్య, దాసి బాబూరావు, మువ్వల స్వామినాథం, మాదాసు దొరబాబు, తోకల నవీన్ తదితరులు టీడీపీలో చేరారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ఐదేళ్ల వైసీపీ పాలనలో పెదపట్నం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సాగునీటి సమస్యతో పెదపట్నం రైతులు కొట్టుమిట్టాడన్నారు. తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, కుంచే నాని, మీనవల్లి నాగేశ్వరరావు, గడిదేసి రవి, ఏసుబాబు, బురకా బాలాజీ, శివ, అయ్యప్ప, లంకే హరికృష్ణ, జనసేన నాయకుడు మాదివాడ రాము తదితరులు పాల్గొన్నారు.


బందరుకోటలో ప్రచారం చేస్తున్న కొల్లు రవీంద్ర, బండి రామకృష్ణ

పర్యాటక కేంద్రంగా బందరుకోట

మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మంగినపూడి బీచ్, బందరుకోట, పాండురంగ స్వామి దేవాలయం, డచ్ సమాధులను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని మాజీ మంత్రి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం బందరుకోట తదితర ప్రాంతాల్లో కొల్లు రవీంద్ర బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, టీడీపీ నాయకులు బచ్చుల అనిల్‌కుమార్, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ కాంతారావు, గోపు సత్యనారాయణ, జనసేన నాయకుడు మాదివాడ రాము పాల్గొన్నారు.

తాడిశెట్టి నరేష్ ప్రచారం

పామర్రు : నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం ఎన్డీయే కూటమికే సాధ్యమని పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్ అన్నారు. పట్టణంలోని వివిధ కాలనీల్లో టీడీపీ మండల ఎన్నికల ప్రచారం పరిశీలకుడు జైపాల్‌తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చిన మరుక్షణంలోనే పింఛన్లు రూ.4 ఇస్తామన్నారు.

అర్తమూరులో వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

బంటుమిల్లి : అర్తమూరు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ నాయకత్వంలో శుక్రవారం టీడీపీలో చేరారు. కాగిత అమర్‌నాథ్, కాగిత రాంబాబు, యార్లగడ్డ రాంబాబు, తోకల స్వాములు, పోలగాని వెంకట కృష్ణారావు టీడీపీలో చేరారు. యార్లగడ్డ శ్రీనివాసరావు వైసీపీ ఆవిర్భావం నాడు పార్టీలో చేరి పార్టీ టిక్కెట్టు ఆశించి భంగపడి టీడీపీలో చేరారు. సామాన్య కార్యకర్తలు భారీ స్థాయిలో టీడీపీ తీర్థం పుచ్చుకోవడంతో అర్తమూరులో మరింత బలం పుంజుకుంది.


గురివిందగుంటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న శిరీష

కాగిత సతీమణి శిరీష ప్రచారం

పెడన రూరల్ : వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి ఇరవై ఏళ్ల వెనక్కి వెళ్లిందని, భవిష్యత్ తరాలకోసం రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పెడన నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ భార్య శిరీష అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలిసి గురివిందగుంట, దావోజిపాలెంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అర్జా నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్, పుట్టి శ్రీనివాసరావు, కాగిత లక్ష్మీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దుష్టపాలన అంతానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి

అచ్చెంపాలెం ఆత్మీయ సమావేశంలో బుద్ధప్రసాద్

ఘంటసాల, ఏప్రిల్ 19 : దుష్ట పరిపాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ పార్టీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అచ్చెంపాలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన అచ్చెంపాలెం గ్రామస్థులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకుపోయి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేసిందన్నారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను రక్షించుకునేందుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కంకణబద్ధులై టీడీపీ అధినేత చంద్రబాబు, బీజేపీ పార్టీలతో జత కట్టారన్నారు. సంపద సృష్టించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. చినకళ్లేపల్లి గ్రామంలో కూడా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అచ్చెంపాలెంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. సీయోను ప్రార్థనామందిరంలో పాస్టర్ ప్రభుదాసు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అచ్చెంపాలెం గ్రామస్థులు బుద్ధప్రసాద్‌ను శాలువాలతో సత్కరించారు. సర్పంచ్ గాజుల నాగ శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన, బీజేపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, కోన రాజశేఖర్, శివప్రసాద్, నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, అయినపూడి భాను ప్రకాష్, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), పరిశె చలపతి, మాజీ సర్పంచ్ మోహనరావు, పైడిపాముల నెహ్రూ, ఆరుంబాక రవి, కుంపటి చిట్టిబాబు, మునిపల్లి బుజ్జి, తాడికొండ సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

సొర్లగొందిలో మండలి కుటుంబ సభ్యుల ప్రచారం

నాగాయలంక : ఉమ్మడి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌కి, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరికి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బుద్ధప్రసాద్ అల్లుడు శీలం అశ్విన్ కుమార్, కుమార్తెలు రత్న ప్రభ, అవనిజ, కోడలు సాయి సుప్రియ శుక్రవారం సొర్లగొందిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మండల టీడీపీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు, మండలి ఉదయభాస్కర్, బా విరెడ్డి వెంకటేశ్వరరావు, బావిరెడ్డి వెంకట శ్రీ నాగలక్ష్మి, లకనం నాగాంజనేయులు, భోగాది రమాదేవి, కన్నా వెంకటేశ్వరరావు, నాయుడు రామయ్య, బొండాడ గణపతిరావు, తలశిల రామకృష్ణ చౌదరి, లంకే శ్రీనివాస ప్రసాద్, కొప్పనాతి చిన చక్రవర్తి, మాదివాడ అర్జునరావు, కొక్కిలిగడ్డ నాగరాజు, ఉప్పల ప్రసాద్, బండ్రెడ్డి మల్లిఖార్జునరావు, వెంకటేశ్వరరావు, తమ్ము ధర్మరాజు, కొల్లాటి ధనుంజయ్, లేబాక అంకాలు, బొడ్డు విజయ్, భోగాది సోమశేఖర్, తలశిల నాని, దున్నా రాజేష్, రేమాల మురళీ, బోలెం పాపారావు, మేడికొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయం కోరుతూ బొబ్బర్లంకలో ప్రచారం

మోపిదేవి : టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న మండలి బుద్ధప్రసాద్, వల్లభనేని బాలశౌరి విజయం కోరుతూ బొబ్బర్లంక గ్రామంలో ప్రచారం ప్రారంభించారు. అంకమ్మ తల్లి ఆలయంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల మండల స్థాయి నాయకులు, మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుద్ధప్రసాద్, బాలశౌరిలను గెలిపించాలంటూ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లిఖార్జునరావు, బొబ్బర్లంక, కొక్కిలిగడ్డ గ్రామసర్పంచ్‌లు దొప్పలపూడి గంగాభవాని, దిడ్ల జానకి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు దిడ్ల రాణి, కొమ్ము పవన్ కుమార్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, మెరకనపల్లి నరేష్, టీడీపీ సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, నాదెండ్ల శరత్ చంద్రబాబు, దొప్పలపూడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బాలశౌరి

గుడివాడకు చాలా చేశా.. ఆదర్శంగా తీర్చిదిద్దుతా : బాలశౌరి

గుడివాడ : గుడివాడలో ఫ్లైఓవర్ నిర్మాణానికి భూసేకరణ సహా నిధులను తీసుకురావడం, ఏరియా ఆసుపత్రిలో లిఫ్ట్, సిటి స్కానర్‌ను ఏర్పాటు, కంకిపాడు-గుడివాడ మధ్యలో ఉన్న రహదారికి ప్రత్యామ్నయంగా గ్రీన్ ఫీల్డ్ రహదారిని హైవే అథారిటీస్‌తో మాట్లాడి సర్వే చేయించడం, గ్రామాల్లో రహదారుల నిర్మాణం వంటి ఎన్నో పనులు ఎంపీగా తాను చేశానని, భవిష్యత్తులో మచిలీపట్నం పార్లమెంట్‌ను ఆదర్శంగా తీసుకునేలా మరిన్ని ప్రాజెక్టులతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు బాలశౌరి తెలిపారు. ఏలూరురోడ్డులోని శ్రీవెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బాలశౌరి మాట్లాడుతూ, తాను ఇప్పటి వరకు వైసీపీతో సంబంధం లేకుండానే అభివృద్ధి పనులు చేశానన్నారు. టీడీపీ అభ్యర్థి అభ్యర్థి వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, యలవర్తి శ్రీనివాసరావు, పిన్నమనేని బాబ్జీ, దావులూరి సురేంద్ర, సూరే గాంధీ, అంగడాల సతీష్, ఎర్రపోతు అర్జున్, వల్లపర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మండలి నామినేషన్ కోసం విరాళాల సేకరణ

మోపిదేవి : మండలి బుద్ధప్రసాద్ నామినేషన్ నిమిత్తం ఇంటికి రూ.10 చొప్పున విరాళాల సేకరణ కార్యక్రమాన్ని బొబ్బర్లంకలో ప్రారంభించారు. రావి దుర్గావాణి, బొబ్బర్లంక సర్పంచ్ దొప్పలపూడి గంగాభవాని, ఎంపీటీసీ సభ్యురాలు దిడ్ల రాణి ఉన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్న త్యాగాలు స్ఫూర్తిదాయకం


గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కొనకళ్ల, కొల్లు రవీంద్ర తదితరులు


కొతవరంలో గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న బాలశౌరి, వెనిగండ్ల రాము

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 19 : స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగువర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న త్యాగాలు స్ఫూర్తిదాయకమని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు అన్నారు. మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా లచ్చన్న చిత్రపటానికి కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.వి.వి. సత్యనారాయణ తదితరులు నివాళులర్పించారు.

బంటుమిల్లి : పెడన ఉమ్మ డి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అర్తమూరులో సుడిగాలి పర్యటన నిర్వహించారు. మొదటగా సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

గుడ్లవల్లేరు : సమాజం కోసం గౌతు లచ్చన్న అందించిన సేవలు మరువలేనివని బందరు పార్లమెంటు జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అన్నారు. గుడ్లవల్లేరు మండల టీడీపీ కార్యాలయం వద్ద శుక్రవారం రాత్రి నిర్వహించిన గౌతు లచ్చన్న వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత కౌతవరం గ్రామంలో గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి వెనిగడ్ల రాముతో కలసి భారీ ర్యాలీగా గుడ్లవల్లేరుకు చేరుకొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము, గురుమూర్తి, బెల్లంకొండ ఏడుకొండలు, శాయిన పుష్పావతి, జంగం మోహనరావు, పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి), పళ్ళెం నరసింహారావు, బూరగడ్డ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వడ్డాది రాజేష్

గుడివాడలో రెండు నామినేషన్లు

గుడివాడ : గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గానికి శుక్రవారం రెండు నామినేషన్‌లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వడ్డాది గోవిందరావు(రాజేష్), బీఎస్పీ అభ్యర్థిగా గుడివాడ బోసుబాబు ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి పి.పద్మావతికి నామినేషన్ పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోవిందరావుతో పాటు సీనియర్ నాయకులు శిష్టా దత్తాత్రేయులు, సీపీఎం నాయకులు ఆర్సీపీ రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి గుడివాడ బోసుబాబుతో బిఎస్‌పి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వేవరపల్లి దేవమణి, జిల్లా అధ్యక్షులు దారం కరుణాకర్, నాయకులు మరియబాబు పాల్గొన్నారు.



గోపీచంద్ సొంత నిధులతో బైరాగిపాలెం రోడ్డుకు మరమ్మతులు

మచిలీపట్నం టౌన్ : బందరు మండలం అరిసేపల్లి గ్రామ శివారు బైరాగిపాలెంలో కోతకు గురయి శిథిలమైన రోడ్డుకు శుక్రవారం గొర్రెపాటి రేవతీ భాను మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. గ్రామస్థుల కోరికపై రోడ్డుకు మరమ్మతులు చేయించామని గోపీచంద్ తెలిపారు. గ్రామపెద్దలు పాల్గొన్నారు.

భద్రాద్రి రాముడి నగరోత్సవం



మచిలీపట్నం టౌన్ : భద్రాద్రి రామాలయంలో స్వామి వారి కల్యాణోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి స్వామి వారిని ఏనుగు అంబారీపై ఊరేగించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన నగరోత్సవంలో ఎస్ఆర్‌వై బాబు, దేవదాయ ధర్మదాయ శాఖ తనిఖీ అధికారి శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహ యాగం ముగింపు సందర్భంగా పూర్ణాహుతి, చక్రస్నానం జరిగింది.


స్నాతకోత్సవంలో పాల్గొన్న న్యాయాధికారి గాయత్రి

రవీంద్రభారతి యూకేజీ స్నాతకోత్సవం

గుడివాడ : చిన్నతనం నుంచి విద్యార్థులు క్రమశిక్షణతో పెరిగేందుకు పాఠశాలల యాజమాన్యం, తల్లిదండ్రులు కృషి చేయాలని గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.గాయత్రి అన్నారు. రవీంద్రభారతి ఇంగ్లీషు మీడియం చిన్నారుల యూకేజీ స్నాతకోత్సవంలో ఆమె పాల్గొని పతకాలు, సర్టిఫికెట్లను అందజేశారు. రవీంద్రభారతి చిన్నారుల క్రమశిక్షణ ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. అన్ని విషయాల్లో క్రమశిక్షణ అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ఏజీఎం దేవేంద్ర, డీన్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభం

అవనిగడ్డ : గీతా మందిరంలో నూతన విమాన శిఖర, జీవ ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భా గంగా శుక్రవారం వాస్తు శుద్ధి, వాస్తు పూజ, వాస్తు హోమం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆగమ పండితుడు నల్లూరు దాశరథి శ్రీనివాస దీక్షితులు బ్రహ్మత్వంలో జరిగిన పూజల్లో మండల పరిషత్ అధ్యక్షురాలు తుంగల సుమతిదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాయంత్రం 7 గంటల నుంచి విశ్వక్సేన పూజ, దీపారాధన దీక్ష, హోమాలు నిర్వహించారు. అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందించగా, ఆలయ ధర్మకర్త యర్రంశెట్టి శ్రీహరిబాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కాంగ్రెస్ పార్టీకి విశేష స్పందన : అందె

అవనిగడ్డ రూరల్ : కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని అవనిగడ్డ నియోజకవర్గ సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందె శ్రీరామమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయిందన్నారు. సీపీఐ, సీపీఎం నాయకులు సంపూర్ణ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.

అగ్నిప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన

మచిలీపట్నం టౌన్ : ఆసుపత్రుల్లో అగ్నిప్రమాదాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మచిలీపట్నం అగ్నిమాపక శాఖాధికారి నరసింహారావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆంధ్రా ఆసుపత్రిలో అగ్నిమాపక శాఖాధికారులు అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఆసుపత్రిలో ముందస్తుగా అగ్నిమాపక పరికరాలు ఉంచడం ముదావహమన్నారు. అగ్నిమాపక శాఖాధికారులు కె. వెంకటేశ్వరరావు, ఎం. రాణి తదితరులు పాల్గొన్నారు.